రైతులతో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-దెందులూరు: రైతులు వివిధ పంటల్లో ఉన్న సస్యరక్షణకు తీసుకోవలసిన చర్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం విజయవాడ బృందం ల్యాండ్ ప్రొడక్షన్ ఆఫీసర్ వీరయ్య చౌదరి బృందం సభ్యులు గోస్వామి, మానస, బుజ్జిబాబు, సునీల్ అన్నారు. సోమవారం దెందులూరు మండలం మేదంద్రపాలెంలో రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జెడి భాష, ఏడి అనిల్ కుమార్ శ్రీ, ఏవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

ప్రజా ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ వి భీమారావు, పోలీసు అధికారులు కోరారు, సోమవారం భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పోలీస్ పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టంకు 21 అర్జీలను ఆయన స్వీకరించారు. అనంతరం సమస్యలు పరిష్కరిం చేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం డీఎస్పీ శ్రీ రఘువీర్ విష్ణు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయశాఖ అధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్

విశాలాంధ్ర-చింతలపూడి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే రత్నం ప్రసాద్ సోమవారం చింతలపూడి సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిందితుల కేసుల వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు అనారోగ్యంగా ఉన్న వారి గురించి ఆరా తీశారు. జైలు ప్రాంగణంలో ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ కృపానందం, పానల్ అడ్వకేట్ ఎల్.వి చైతన్య, పి ఎల్ వి ఎన్ ఏసు రత్నం, కోర్టు సూపరింటెండెంట్ పి.గుర్వి నాయుడు, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈలంపూడి సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర -భీమవరం: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను ఆదుకోవాలని, సొసైటీ బ్యాంక్ అభివృద్ధికి త్రిసభ్య కమిటీ సభ్యులు కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం మండలం ఈలంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సోమవారం ఈలంపూడి గ్రామంలో నిర్వహించారు. చైర్మన్‌గా మంతెన త్రినాథ రాజు, డైరెక్టర్లుగా యర్రంశెట్టి లక్ష్మణ్, బొక్కా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ త్రిసభ్య కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేస్తూ రైతులకు వెన్నుదన్నుగా ఉండాలన్నారు. బ్యాంకుకు సంబంధించి ఏ అవసరమున్నా ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు తో మాట్లాడి ఏర్పాటు చేస్తానని, మంచి అభివృద్ధి లో ఈలంపూడి సొసైటీని నడిపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, సర్పంచ్లు, మండల అధ్యక్షులు కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర - చింతలపూడి : భావి భారత్ భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ప్రొటెక్ట్ టుడే సెక్యూర్ టుమారో అనే నినాదంతో బాల్య వివాహాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ పై న్యాయ అవగాహన కార్యక్ర మాన్ని సోమవారం ఉదయం చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు తీవ్ర హానిని కలిగిస్తాయని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంపొందితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి .క్రాంతి కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణలో పోలీసు శాఖ పాత్రను వివరించారు. విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు విద్యార్థులు సామాజిక బాధ్యతతో చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. యంఇవో కిరణ్, ఐటీసీ కౌన్సిలర్ ఎన్. అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులుగా మారి సమాజంలో మార్పునకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీవారి గిరి ప్రదక్షిణ వేడుక

- భక్తులకు సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలం

విశాలాంధ్ర -ద్వారకాతిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న గిరి ప్రదక్షిణ వేడుక అంగరంగ వైభవంగా భక్తులకు కనువిందు చేసింది. వేలాదిగా పాల్గొన్న భక్తజనులతో శ్రీవారి క్షేత్రం పులకించింది. ఎటు చూసినా భక్తజన సంద్రమే.. ఏ నోట విన్నా గోవింద నామస్మరణలే వినిపించాయి. మేళతా ళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్చరణలు, గజ, అశ్వ, వృషభసేవలు నడుమ సోమవారం సాయంత్రం ఈ వేడుక అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన కూడలిలో సుగంధ భరిత పుష్ప మాలికలతో శోభాయమానంగా అలంకరించిన శేష వాహనంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించారు. ఈఓ ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి,ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, ఈఈ భాస్కర్, శేష వాహనంపై కొలువైన చిన వెంకన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శేష వాహన రథంతో పాటు, స్వామి వారి ధర్మ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రగా ఐదు కిలోమీటర్ల మేర గిరి చుట్టూ తిరిగారు. ఈ గిరి ప్రదక్షిణ యాత్ర శ్రీవారి పాదుకా మండపం నుంచి దొరసానిపాడు, రాళ్లకుంట రహదారి గుండా కొండపైకి, అక్కడి నుంచి ఉగాది మండపం మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది.

ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో భక్తులకు ఇక్కట్లు

పుణ్య క్షేత్రమైన ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో భక్తులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఆలయ అధికారులు బాధ్యత రాహిత్యంతో భక్తులు నానా అవస్తలు పడ్డారు. గిరి ప్రదక్షిణలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. శ్రీవారి గిరిప్రదక్షిణకు సోమవారం వేలాదిగా భక్తులు తరలి రాగా వారికి మౌలిక సదుపాయాల కల్పనలో ఆలయ అధికార యంత్రాంగం వైఫల్యం చెందింది. అంచనాకు మించి భక్తులు తరలి రావడంతో మంచినీళ్లు సైతం అందించలేక అధికారులు చేతులెత్తేశారు. దీంతో గిరి ప్రదక్షణ చేసే భక్తుల బాధలు వర్ణనాతీతమనే చెప్పాలి.

CHANGE OF NAME

I, Swamy Penugonda S/o VENKATA PATTABHI RAMAYYA PENUGONDA, 1-133, SRI NAGAR COLONY, ANAKODERU ROAD, BHIMAVARAM MANDALAM, Rayalam(Rural), West Godavari, BHIMAVARAM, AP-534208. I have changed my name from **PENUGONDA SATYA VEERA VENKATA NAGA RAMA SUBRAHMANYA MANIKANTA SWAMY(Old name)** to **SWAMY PENUGONDA (New name)** hence forth I am being called **SWAMY PENUGONDA** for all purposes.

భూదాన యజ్ఞం బోర్డు భూములు బాధితులకు ఇప్పించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో నాలుగు దశాబ్దాల క్రితం పేదలకు పంపిణీ చేసిన భూదాన యజ్ఞం బోర్డు భూములు గ్రామంలో పెత్తందారులు ఆక్రమించు కున్నారని, వారి నుండి తిరిగి బాధితులకు ఇప్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. సోమవారం తాడువాయిలో భూ సమస్యలపై జరిగిన గ్రామ సభలో సీపీఐ ఆధ్వర్యంలో, భూదాన భూముల బాధితులతో కలిసి డిప్యూటీ తహసీల్దారు రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రమేష్ ని కలిసి బాధితులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ 40ఏళ్ల క్రితం భూదాన యజ్ఞం బోర్డు పేదలు, నిరుపేదలకు ,తాడువాయి పంచాయ తీలో 103 మంది పేదలకు ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున 103 ఎకరాలు పంపిణీ చేశారని తెలిపారు. ఇందులో కొంతమంది వారి ఆర్థిక అవసరాల నిమిత్తం గ్రామంలో కొందరు పెద్ద రైతులకు కౌలుకు ఇచ్చారని, ఇది ఆసరాగా చేసుకున్న పెద్దలు అప్పటి రెవెన్యూ అధికారులతో మిలాఖత్ అయి పట్టాలు పొందారని ఆయన అన్నారు. విషయం తెలుసుకున్న పేదలు కౌలు పేరుతో తమను మోసం చేశారని వేడుకుంటున్నా, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించడం లేదన్నారు. దీంతో సీపీఐ నాయకుల చొరవతో తాడువాయిలో సోమవారం భూ సమస్యలపై జరిగిన గ్రామసభలో డిప్యూటీ తహసీల్దారును కలిసి సమస్య వివరించినట్లు తెలిపారు. ఇప్పటికైనా భూదాన యజ్ఞంబోర్డు ఎవరికైతే పట్టాలు ఇచ్చిందో తిరిగి వారికే ఆ భూమిని ఇప్పించాలని సీపీఐ నాయకులు డిప్యూటీ తహసీల్దారును కోరారు. అలా జరగని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో, అసలు పట్టాదారులకు భూములు దక్కేవరకు పలు రూపాల్లో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకట రమణ రాజు, జీలుగుమిల్లి మండల కార్యదర్శి కారం ధారయ్య, వేలేరుపాడు మండల కార్యదర్శి బాడిస రాము , జ్యోతి, ఝాన్సీ, రమాదేవి, పునుగు మాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలి

- అవాంఛనీయ సంఘటలు జరగకుండా భద్రతా చర్యలు

- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర - ద్వారకా తిరుమల: ముక్కోటి ఏకాదశి రోజున ప్రతీ ఒక్క భక్తుడుకి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు దర్శన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేవాలయ అతిథి గృహంలో అధికారులతో దర్శన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున శ్రీవారిని 35 వేల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున, భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూ లైన్లలో భక్తులు రద్దీ కారణంగా ఎలాంటి తోపులాటలు లేకుండా చూడాలని, గర్భిణీలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి శ్రీవారిని దర్శించుకునే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భద్రతను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకుండా గత సంవత్సరం కన్నా మెరుగ్గా ఏర్పాట్లు చేయాలన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, డిఎంహెచ్ఓ డాక్టర్ పి .జె. అమృతం, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ జయ శర్మ, దేవాలయ బోర్డు చైర్మన్ ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్.వి.ఎన్.ఎన్ . నివృతరావు ఈఓ ఎన్ .వి.ఎస్. ఎన్ . మూర్తి, ఈఈ డి .వి. భాస్కర్, తహసీల్దార్ జె.వి. సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యూ లైన్లు, కంపార్ట్మెంట్‌లు, ఆలయం నుండి బయటకు వచ్చే మార్గాలు, పార్కింగ్, ఆలయంలో ఉత్తరద్వార దర్శనం వద్ద ఏర్పాట్లు ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

రెవెన్యూ క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లా రెవెన్యూ యంత్రాంగం జవాబు దారీతనంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి క్లినిక్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం కలెక్టరేట్ ఆవరణలో సోమవారం కలెక్టర్ చదలవాడ నాగరాణి రెవిన్యూ క్లినిక్లను ప్రారంభించి, పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. వీటిలో దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగము, 22-ఏ సమస్యలు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర్ణం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల విభాగాలున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు రెవెన్యూ క్లినిక్ ఏర్పాటుచేసి నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ నూతన విధానం ద్వారా రెవెన్యూ సమస్యలు త్వరిత పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. జిల్లాలో ఎక్కువగా భూసంబంధ సమస్యలు ఉంటున్నాయని వాటన్నింటికీ రెవిన్యూ క్లినిక్ ద్వారా చక్కటి పరిష్కారం లభించనుందన్నారు. సోమవారం రెవెన్యూ క్లినిక్ ద్వారా 59 అర్జీలను స్వీకరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు, వివిధ మండలాల తహసిల్దార్లు రావి రాంబాబు, సుందర సింగ్, దసిక వంశీ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏడిద శ్రీనివాసరావు, ఏవి రామాంజనేయులు, కే ఆర్ సి సి తహసిల్దార్ సాయి కృష్ణ, డిప్యూటీ తహసిల్దారులు మద్రాపు సన్యాసిరావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఏఎంసి చైర్మన్ సాంబశివరాజుకు మార్కెట్ యార్డులో సంతాప సభ

విశాలాంధ్ర-ఉండి : మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు సంతాపసభ స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం నిర్వహించారు. ఏఎంసి చైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు (శ్రీను బాబు) వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు బోర్డు సభ్యులు సాంబశివరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, రామకృష్ణంరాజు, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాంబశివరాజు 2017 నుండి 18 వరకు ఏఎంసీ చైర్మన్ బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. ఆయన హయాంలో మార్కెట్ యార్డుకు వన్నె తెచ్చారని కొనియాడారు. ఎన్నో పుంత రోడ్లు గ్రావెల్ రోడ్లు వేసిన ఘనత సాంబరాజుకు దక్కుతుందన్నారు. సాంబరాజు రైతులకు మెరుగైన సేవలు అందించి వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని పేర్కొన్నారు. సాంబరాజు ఆదర్శాలను ప్రస్తుత బోర్డు ముందు తీసుకెళుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు సొసైటీ చైర్మన్ కొత్తపల్లి నాగరాజు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి మావుళ్ళు, బోర్డు సభ్యులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉండేల్ కట్ట చెరువు కబ్జా

నాలుగు ఎకరాల ప్రజా సంపదపై అక్రమాల రాజ్యం

విశాలాంధ్ర- కామవరపుకోట: కామవరపుకోట మండలం కొత్తూరు గ్రామ పరిధిలోని ఉండేల్ కట్ట చెరువు ఆక్రమణలతో మట్టిలో కలిసిపోతున్నా సంబంధిత అధికార యంత్రాంగం ఇప్పటివరకు కళ్ళుమూసుకుని ఉన్న వాస్తవం వెలుగులోకి వచ్చింది. సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును కొందరు వ్యక్తులు గడ్డివాములు, పశువుల శాలలు, పశువుల ఎరువు నిల్వ కేంద్రాలుగా మార్చి ప్రభుత్వ భూమిని బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారని సీపీఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు తీవ్రంగా ఆరోపించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఐ కొత్తూరు గ్రామ శాఖ కార్యదర్శి కొప్పిశెట్టి నాగాంజనేయులతో కలిసి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. చెరువు పరిధిలో అక్రమ సామాజిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన అధికారులకు స్పష్టంగా తెలిపారు. ప్రజల అవసరాల కోసం ఉండాల్సిన చెరువు స్వార్థపరుల చేతిలో అక్రమ ఆస్తిగా మారడం ప్రజాస్వామ్యానికి తూట్లుపొడిచినట్లేనని టీవీఎస్ రాజు వ్యాఖ్యానించారు. చెరువును వెంటనే సమగ్రంగా సర్వే చేయించి అక్రమ ఆక్రమణదారులను తొలగించాలని, అప్పుడే ప్రజా ప్రయోజనాల కోసం ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని ఆయన డిమాండ్ చేశారు. .ప్రజా ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం కొనసాగితే ఊరుకునేది లేదని, ఉండేల్ కట్ట చెరువును ప్రజలకే తిరిగి అందించే వరకు సీపీఐ పోరాటం ఆగదని నాయకులు తేల్చిచెప్పారు.

పోలవరం బంద్ విజయవంతం

విశాలాంధ్ర-పోలవరం: పోలవరం కేంద్రంగా,పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇరిగేషన్, వెలుగు తదితర ప్రభుత్వ కార్యాలయాలు మూసి వేశారు. ప్రధాన రహదారులలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగాతమ షాపులను మూసి బంద్‌లో పాల్గొన్నారు. మెయిన్ బజార్ అంతా నిర్మానుష్యంగా మారాయి. పోలవరం జిల్లా సాధిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి జిల్లా సాధన సమితి కన్వీనర్ నాళం గాంధీ, బుగ్గా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు పోలవరం ప్రాంత వాసులకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలం అవుతుందని, దానితోపాటు పోలవరం ప్రాంతం కూడా అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆనందించామన్నారు. కాని అభివ ృద్ధి అందని ద్రాక్ష అయ్యిందన్నారు.ఉపాధి లేక,కనీసం కూలీ పనులు దొరకక పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం జిల్లాలో పోలవరం లేకపోవటం హాస్యస్పదమని జల్లేపల్లి వెంకటనరసింహరావు (జె.వి),కొటంరాజు రాంబాబు ఎద్దేవా చేశారు. పోలవరం జిల్లా కేంద్రం చేసే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాంబాబు,సొబ్బన మోహన్,మిడియం వెంకటస్వామి,కోరసిక నాగబాబు, రేలంగి సూర్యచంద్రం,తూరం సాయి,కొమ్ముశెట్టి వెంకటేశ్వరరావు,కోరసిక శ్రీను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ధర్మాజీగూడెంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర-లింగపాలెం: మెట్ట ప్రాంతంలో దశాబ్దాల కాలంగా నాణ్యమైన విద్యుత్తు కోసం ఎదురుచూస్తున్న వినియోగ దారుల ఆశ ఎట్టకేలకు నెరవేరింది. సబ్‌స్టేషన్ నిర్మాణంలో ఎన్నో అవాంతరాలు ఎదురైనప్పటికీ అధికారులు ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించడంలో ఫలితాలు సాధించారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేయటం వల్ల అవాంతరాలను అధిగమించి నిర్మాణాన్ని పూర్తి చేశారు. దాదాపు రూ.50 కోట్లతో ధర్మాజీగూడెంలో నిర్మించిన 132/33 కె.వి సబ్ స్టేషన్ను సోమవారం ప్రారంభించారు.ఈ సబ్ స్టేషన్ వల్ల లింగపాలెం మండలంలోని దాదాపు 25 వేల కనెక్షన్లకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుంది. ఇంతకుముందు లింగపాలెం మండలానికి చింతలపూడి,పెదవేగి,కె.కోట గ్రామాల నుంచి విద్యుత్తు సరఫరా అయ్యేది. దూర ప్రాంతం నుంచి విద్యుత్తు సరఫరా జరగటం వల్ల ఎన్నో అంతరాయాలు ఏర్పడి వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇకపై అటువంటి పరిస్థితి ఉండదు. ఈ సబ్ స్టేషన్ ప్రారంభించడం పట్ల వినియోగదారులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో సిఈ సుధీర్‌కుమార్, ఎస్ఇ లు మనోహర్,బిందు, ఏడిఏ రంజిత్ కుమార్, ఏఈ రాజ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తున్న పది మంది అరెస్టు

విశాలాంధ్ర-టి.నరసాపురం: కోడి పందాలు నిర్వహిస్తున్న పది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం వల్లంపట్ల పంచాయతీలోని సాయంపాలెం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో సోమవారం తన సిబ్బందితో దాడి చేసి పది మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి తొమ్మిది మోటారు సైకిళ్ళు, రూ.3100 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

అర్జీలు పరిష్కరించాలి -కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పిజిఆర్ఎస్‌లో ప్రజల నుండి అందిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి న్యాయమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్జీదారుల ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోపుగా వారు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్ చదల వాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 221 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజల నుంచి అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా న్యాయమైన పరిష్కారం చూపాలన్నారు.

రెవిన్యూ క్లినిక్ ద్వారా సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-లింగపాలెం: ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన రెవెన్యూ క్లినిక్ విధానం వల్ల రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని ఈ క్లినిక్ ద్వారా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ నజీముల్లాషా తెలిపారు. రెవెన్యూ క్లినిక్‌లో యడవల్లికి చెందిన చలసాని ప్రవీణ్ తనకు చెందిన జిరాయితీ భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని దీనిపై అధికారులు దర్యాప్తు చేసి తనకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చాడు. ఎకరం ఇరవై సెంట్లు సంబంధించిన భూమిని అన్యాక్రాంతం చేశారని ఆరోపించాడు. ఈయన ఫిర్యాదును స్వీకరించిన తహసీల్దార్ సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఈ రెవెన్యూ క్లినిక్ ఉపయోగపడుతుందని అన్నారు.

రెండు గ్రామాల్లో రీ సర్వే: లింగపాలెం మండలంలో నాలుగో ఫేజ్‌లో కలరాయనగూడెం, ధర్మాజీగూడెంలో రీ సర్వే మొదలుపెట్టినట్లు తహసీల్దార్ వెల్లడించారు. ఇప్పటివరకు జరిగిన మూడు ఫేజ్‌లలో ఏడు గ్రామాలలో రీసర్వే పూర్తయ్యిందని, మరో నాలుగు గ్రామాలలో రీ సర్వే జరుగుతుందని ఇవి జరుగుతుండగానే మరో రెండు గ్రామాలలో రీ సర్వేను మొదలుపెట్టామని తహసీల్దార్ తెలిపారు. రీ సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఈయన వివరించారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు, డిప్యూటీ తహసిల్దార్ ప్రసాదు, రీసర్వే పై పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.

అమ్మానాన్నల సేవలకు గుర్తుగా దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-లింగపాలెం: టి.సి.హెచ్.ఆర్.పాలెంకు చెందిన దివంగత పింగుల ఆనందరావు, కటాక్షం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దివంగత ఉపాధ్యాయ దంపతులు ఉపాధ్యాయులుగా, సామాజిక సేవ ద్వారా ప్రజలకు చేసిన సేవలను స్థానికులు గుర్తుచేసుకొని వారికి నివాళులు అర్పించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకెళ్లాలని పలువురు కోరారు.

రసాయనాలు వద్దు...కషాయాలు ముద్దు

విశాలాంధ్ర - చాట్రాయి : ఆహారపంటల వ్యవసాయసాగులో రసాయనాలు వద్దని కషాయాలే ముద్దని చనుబండ సొసైటీ చైర్మన్ మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఆదేశం మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కొరకు సచివాలయం - 1 నుండి చనుబండ సెంటర్ వరకు రైతులతో ర్యాలీ నిర్వహించారు. రసాయ నాలు వద్దు - కషాయాలు ముద్దు, నవధాన్యాల సాగు - నేలతల్లి బాగు, అజోల్లా ఉండగా - యూరియా దండగ, నవధాన్యాల సేద్యం- పుడమి తల్లికి నైవేద్యం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ఆహారమే ఔషధం అన్నారు. ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్‌లు చంటి బాబు, అర్జునరావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొంతు సతీష్, గవర వెంకటేశ్వరరావు, తాతయ్యబాబు, చిన్నం లక్ష్మీనారాయణ, చీదిరాల మోహనరావు, గత్తం వెంకటేశ్వరరావు, చనుబండ ఐసీఆర్‌పీ మాధవి, చాట్రాయి మండలం లోని వివిధ గ్రామాల ఐసీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

ఉండి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర- ఉండి: ఉండి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మి అన్నారు. ఉండి మండలం ఉణుదుర్రు, యండగండి, పాఠశాలలో సోమవారం ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి, హెూమియో పిల్స్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నాగలక్ష్మి మాట్లా డుతూ ఇంటర్నేష నల్ డైరెక్టర్ సుభాష్ బాబు సౌజన్యంతో జిల్లా లయన్స్ క్లబ్ ఇచ్చిన విద్యాసామాగ్రిని జిల్లాలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేయటం అభినందనీయమని తెలిపారు. క్లబ్బు సామాజిక సేవలు ఎన్నో అందిస్తుందని కొనియాడారు. రానున్న కాలంలో మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. క్లబ్ అధ్యక్షులు రంగరాజు, కార్యదర్శి పెన్మెత్స రంగప్రసాదరాజు, పాఠశాల హెచ్.ఎం కుక్కల వామనమూర్తి, యండగండి పాఠశాల హెచ్ఎం కె.శ్రీలక్ష్మి మాట్లాడారు. క్లబ్ మాజీ ప్రెసిడెంట్ సత్తి బ్రహ్మారెడ్డి, టీచర్లు ఎ. అంజిబాబు, వి. కె .సుభద్ర, బి. క్రాంతి, పీటిఎల్.దేవి, బి. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్‌లో ఐదు దరఖాస్తుల పరిష్కారం

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : మండలంలోని జీలుగుమిల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమస్యలున్న బాధితుల నుంచి దరఖాస్తుల స్వీకరించినట్లు తహసీల్దార్ ఉదయ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల ప్రకారం సోమవారం రెవిన్యూ క్లినిక్ నిర్వహించినట్టు తెలిపారు. దీనిలో భాగంగా 8 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 5 దరఖాస్తుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి ఎండార్స్మెంట్ ఇచ్చినట్లు తహసీల్దార్ ఉదయ్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే వెంకటలక్ష్మి, ఎంఈఓ. కే శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ రామనుజం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జాన్ వెల్సీ, ఏపీవో శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ హౌసింగ్ సూపర్వైజర్ జి. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - కడియం : మండల కేంద్రమైన కడియం రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు ఆదేశానుసారం ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న, ఏఎస్ఐ నాగేశ్వరరావు, కానిస్టేబుల్స్ మల్లికార్జున, వెంకట్ లు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మండలంలోని జేగురుపాడు గ్రామశివారు, పాముల మెట్ట, జగనన్న కాలనీకి చెందిన జగతా గంగాధరం కుమారుడు జగతా శివ (19) ప్రమాదంలో మరణించినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న తెలిపారు.

రీసర్వేకు రైతులు సహకరించండి

విశాలాంధ్ర - గోపాలపురం : మండలంలోని చిట్యాల గ్రామంలో రీ సర్వే ఫేజ్-4 లో భాగంగా సోమవారం గ్రామ సర్పంచ్ నూతంగి బేబీ సరోజిని అధ్యక్షతన రీ సర్వే గ్రామసభ, ర్యాలి రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ రీ-సర్వే ప్రాముఖ్యత, ఉపయోగాలు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. రీ-సర్వేకు కావలసిన వివరాలను వీఆర్వోలకు అందజేసి రీ-సర్వేకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్, పి.వి.సాంబశివరావు, సర్పంచ్ నుతంగి సరోజినితో పాటు వీఆర్వో లక్ష్మి, గ్రామా సర్వేయరు రవి రాజు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి. నరసింహా కిషోర్ నిర్వహించారు.

జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నాటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 30 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు , ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

రెవెన్యూ క్లినిక్‌తో సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - నల్లజర్ల : తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే రెవెన్యూ క్లినిక్ ద్వారా దరఖాస్తు చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని నల్లజర్ల డిప్యూటీ తహసీల్దార్ రాజబాబు సూచించారు.

సోమవారం నల్లజర్ల తహసీల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించి ఒక దరఖాస్తు అందజేశారని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. భాను. వీఆర్వోలు, ప్రజలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర -కొవ్వూరు : అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు మండలం తోగుమ్మి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.70 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

ప్రారంభించారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అంచనా విలువ రూ. 30 లక్షలతో మంజూరైన డబ్ల్యూ బిఎం రోడ్డు , రూ. 20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ కు శంకుస్థాపన చేశారు. పిఎంఎవై నిధులనుండి 20 లక్షల సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తోగుమ్మి సచివాలయాన్ని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామ అభివృద్ధికి సంక్షేమ ఫలాలు ప్రతి పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, ఉప్పులూరి నారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి కళాధర్ చక్రవర్తి, కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాళ్లపూడి మండల ఆర్య వైశ్య సంఘ అధ్యక్షునిగా జర్నలిస్ట్ రాజా

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండల ఆర్య వైశ్యసంఘం అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ అప్పన రాజాను ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు సింహాద్రి జనార్దన్‌రావు, తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు గోకవరపు బాబులు సంయుక్తంగా ప్రకటించారు. ఇటీవల పదవీకాలం పూర్తి అయిన నేపథ్యంలో ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బాబులు ఇంట్లో జరిగిన సమావేశంలో కమిటీని ప్రకటించారు.



ఇటీవల తాళ్లపూడి గ్రామ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా యాండపల్లి శేఖర్ కార్యవర్గం నియమించగా, తాజాగా తాళ్లపూడి మండల ఆర్య వైశ్య సంఘ నియామకం పై జనార్దన్ రావు ద ృష్టి పెట్టారు. ప్రతి గ్రామం లో సమర్ధత, ఇష్టత ఉన్న వారిని కమిటీ లో చేర్చి నూతన కమిటీ ఎన్నిక చేసినట్లు జనార్దన్ తెలిపారు. తాళ్లపూడి మండల ఆర్య వైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్దన్ రావు సూచనలతో, అధ్యక్షులుగా అప్పన రాజా, ఉపాధ్యక్షులు గా కొండూరి ప్రసాద్, మండా శ్రీనివాస రావు, కొత్త చినబాబు, కార్యదర్శిగా గోకవరపు మాణిక్యం సహా కార్య దర్శులుగా కొత్త నాని, కోశాధికారిగా కొల్లేపర అయ్యప్ప మరికొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక అయ్యారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. జనార్దన్‌రావు ఏర్పాటు చేసిన నూతన కమిటీలో తమకు ప్రాతినిధ్యం కల్పించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సమావేశం లో రైస్‌మిల్లర్లు, జిల్లా సంఘ సహ కార్యదర్శి కొండూరి సుధాకర్, గోకవరపు సూరిబాబు, కొండూరు ప్రసాద్, అప్పన చంద్ర గుప్తా, గోకవరపు మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ

విశాలాంధ్ర - తాళ్లపూడి : ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఏర్పాటు చేసే పి.జి.ఆర్.ఎస్ తో పాటుగా రెవెన్యూ క్లినిక్ లు నిర్వ హించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు తాళ్లపూడి లో కూడా సోమవారం రెవెన్యూ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసే రెవెన్యూ

క్లినిక్ లు ద్వారా రీ సర్వే సమస్యలు, జాయింట్ పట్టాల సమస్యలపై వచ్చిన అర్జీలపై చర్యలు తీసుకొంటారని తెలిపారు. ఈ సమస్యలున్న వారు ఇక్కడ అర్జీ పెట్టుకుని పరిష్కారం పొందవచ్చని తహసీల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు.మండల తహసిల్దార్ ఆదేశాలపై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేశారు. రెవెన్యూ ఉద్యోగి కె.రామక ృష్ణ, మండల సర్వేయర్ సత్యనారాయణ , సర్వే సిబ్బంది హాజరయ్యారు.

మంత్రుల సహకారంతో నిడదవోలు అభివృద్ధి

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సహకారంతో నిడదవోలులో శరవేగంగా అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ అన్నారు. స్థానిక పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్ కృషితో పురపాలక శాఖ మంత్రి నారాయణ మున్సిపల్ స్పెషల్ గ్రాంట్‌గా మూడు కోట్ల రూపాయలను మంజూరు చేశారన్నారు. వాటితో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు నిర్మించనున్నట్లు తెలిపారు. దాంతోపాటు 15వ ఆర్థిక సంఘం నిధులు మొదటి విడతగా కోటి 60 లక్షలు, రెండవ విడతగా కోటి 55 లక్షలు మొత్తం మూడు కోట్ల పదిహేను లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. రుడా నిధులు రూ.86 లక్షలతో ఆర్టీసీ బస్టాండ్ నుండి మాలకోడు వరకు అభివ ృద్ధి పనులు చేపట్టనున్నా మన్నారు.105 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పుష్కరాల పనుల ప్రతిపాదనలను కలెక్టర్,ఆర్డిఓ సమక్షంలో ఆమోదం లభించే అవకాశం ఉందన్నారు. నిడదవోలు పట్టణ ప్రజలు ఎంతో కాలంగా వేచి చూస్తున్నా గోదావరి వాటర్ సరఫరా పనుల టెండర్లను నేడు ఆమోదించనున్నట్లు చైర్మన్ ఆదినారాయణ సమావేశానికి తెలిపారు. అనంతరం అజెండాలని తీర్మానాలను చదువుతుండగా 9 వ వార్డు కౌన్సిలర్ ఉసురుమర్తి జాన్ బాబు తన వార్డులో కౌన్సిల్ ఆమోదించిన రోడ్డు నిర్మాణపనులను

చేపట్టకపోవడంతో ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తూ తమ వార్డులో తలెత్తుకు తిరగలేని పరిస్థితి దాపురించిందని వాపోయారు. దాంతో స్పందించిన అధికారులు కౌన్సిలింగ్ ఆమోదించిన పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఆ టెండర్లను క్యాన్సిల్ చేసి రీటెండర్లను పిలవడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పురపాలక సంఘంలో సింగిల్ టెండర్లను ఆమోదించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, ఇకపై సింగిల్ టెండర్లను ఆమోదించకుండా చర్యలు తీసుకోవాలని 21వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి సత్తిబాబు అన్నారు.

కమ్యూనిటీ భవనాలపై పురపాలక సంఘ పర్యవేక్షణ ఉండాలి

పురపాలక స్థలాలలో నిర్మించిన కమ్యూనిటీ భవనాలపై పురపాలక సంఘ పర్యవేక్షణ ఉండాలని పలువురు కౌన్సిలర్లు అన్నారు. నాయి బ్రాహ్మణ సేవ సంఘం, జ్యోతిర్మయి దివ్యంగుల సంక్షేమ సంఘం అభ్యర్థనల మేరకు ఆయా సంఘాలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని పురపాలక సంఘం కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానాన్ని కోరారు. కౌన్సిల్ సభ్యులు స్థలాల కేటాయింపు తీర్మానాన్ని ఆమోదిస్తూ, పలు వార్డులలో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కృషి చేయవలసిందిగా చైర్మెన్ భూపతి ఆదినారాయణను కోరారు. దాంతోపాటు ఇప్పటికే పట్టణంలో నిర్మించిన కమ్యూనిటీ భవనాల పై పురపాలక సంఘ పర్యవేక్షణ కొరవడిందని,ప్రభుత్వ కార్యక్రమాలకు కూడ ఆ భవనాలను నిర్వాహకులు ఇవ్వడం లేదని పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. కౌన్సిలర్ వసీరుద్దీన్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎం ఏ అజీజ్ బంధువులు ఇచ్చిన స్థలములో నిర్మించిన ఏబీఎస్ టౌన్ హాల్ ప్రస్తుత నిర్వహకులు దాతల లక్ష్యం నెరవేర్చకుండా వ్యాపారాలను చేసుకుంటున్నారని ఆరోపించారు. దాతలకు సంబంధం లేని వ్యక్తులు దానిని నిర్వహిస్తూ లాభాపేక్షతో కూడిన వ్యాపారాలను చేస్తున్నారని అది దాతల లక్ష్యానికి వ్యతిరేకమన్నారు. ఏబిఎస్ టౌన్ హాల్ పరిరక్షణను కూడ పురపాలక సంఘ పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సమావేశాన్ని కోరారు. దాంతో స్పందించిన చైర్మన్ ఆదినారాయణ పట్టణంలో పురపాలక సంఘ స్థలలలోను, దాతలు ఇచ్చిన స్థలాలలోను నిర్మించిన కమ్యూనిటీ భవనాల వివరాలను తదుపరి జరిగే సమావేశానికి తెలపాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మీ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు యలగడ బాలరాజు, ఎస్.కె. వజిరుద్దీన్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ టి యల్ పి ఎస్ ఎస్ కృష?వేణి ఇంజనీరింగ్, శానిటేషన్, ప్రజా ఆరోగ్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన నాసా ఆస్ట్రోనాట్ జాహ్నవి

విశాలాంధ్ర - కడియం : అంతరిక్ష ప్రయాణం కోసం నాసా (ఎన్ ఎ ఎస్ ఎ) కు ఎంపికైన, ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగు విద్యార్థిని దంగేటి జాహ్నవి పలువురికి ఆదర్శంగా నిలిచారని జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ఎస్ నెహ్రూ అన్నారు. నాసా కు సంబంధించిన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్ (ఐ ఎ ఎస్ పి) పూర్తి చేసిన తొలి భారతీయ మహిళ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగు తేజం దంగేటి జాహ్నవి సోమవారం ఉదయం కడియం జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాలకి విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నెహ్రూ పాల్గొని, మాట్లాడుతూ కృషి, పట్టుదలతో జాహ్నవి సాధించిన విజయాలను ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే శాస్త్రీయ ద ృక్పథాన్ని అలవరుచుకోవాలని పేర్కొన్నారు. జాహ్నవి మాట్లాడుతూ తాను నాసా కు ఎన్నికైన అనుభవాలను, ఎంపికైన విధానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. అంతరిక్షానికి సంబంధించి విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఏరో స్పేస్ ఇంజనీరింగ్ కు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ మాట్లాడుతూ తమ పాఠశాలకు వచ్చి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపి ప్రోత్సహించిన జాహ్నవికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు మణికుమార్, నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యాషన్‌లో కొత్త విప్లవాన్ని సృష్టిస్తున్న బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర-రాజమండ్రి : ఫ్యాషన్ కళకు తెలిసిన పద్ధతులను అధిగమించి ఒక కొత్త అమోఘమైన కథను సమర్పిస్తూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఈ సంవత్సరం ఎడిషన్‌ను ముగించింది. దిగ్గజపు హౌరా బ్రిడ్జి యొక్క నాటకీయమైన నేపథ్యంలో మరియు నగరం యొక్క చారిత్రాత్మక హుగ్లీ నదిని అదుతేమైన రన్ వేగా మార్చే

ఈ ముగింపు ఎడిషన్ డిజైనర్ అనామిక ఖన్నా ఏ కే చే ప్రయోగాత్మకమైన కలక్షన్ ను ప్రదర్శించింది. ఆకర్షణీయమైన ఇషాన్ ఖట్టర్ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణతో ఇది సంప్రదాయాన్ని అధిగమించి డిజైన్ ను ముందుకు తీసుకువెళ్లింది మరియు ఫ్యాషన్ ను తదుపరి యుగంలోకి తీసుకువెళ్లింది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, ఈ ప్రదర్శన కళా పనితనం యొక్క దీర్ఘకాల భావనలను సవాలు చేసింది, దానిని స్థిరమైన సంప్రదాయంగా కాకుండా సజీవమైన, అభివ ృద్ధికరమైన పరిమాణంగా పరిగణిస్తుంది. అనామికా ఖన్నా యొక్క ప్రసిద్ధి చెందిన జర్దోజీ, చికన్ కారీ మరియు మిర్రర్ పనితనం ప్రదర్శించింది వాటిని ప్రత్యేకంగా నిలబెట్టింది మరియు ఆధునిక టైలరింగ్, మెటాలిక్ జోక్యాలు మరియు విశ్వంతో ప్రేరేపించబడిన గ్రాఫిక్స్ ద్వారా పునః కూర్పు చేసింది. హుగ్లీ నది మధ్యలో లంగరు వేసిన ఒక పడవపై ఈ ప్రదర్శన జరిగింది. దానిని ఫ్యాషన్ యొక్క తేలియాడే థియేటర్ గా మార్చింది. డైవర్స్ పడవలోకి రావడం మరియు కాంతి, పొగ, శబ్దాలు ద్వారా సజీవంగా మారడంతో ఇది ప్రారంభమైంది. ప్రతిస్పందించే లేజర్స్ ప్రతి స్టెప్ తో మారుతూ , ప్రదర్శన యొక్క వేగాన్ని మరియు ఉద్వేగాన్ని రెట్టింపు చేస్తూ , నిర్మాణం లోపల నుండి అత్యంత ఉత్సాహవంతమైన స్కోర్ కు మోడల్స్ కనిపించారు. కథనం శక్తివంతమైన చెయిన్ మెయిల్ రూపాలతో ఏకీక ృత స్టేట్మెంట్ గా ప్రదర్శించబడింది. నగరంలోని ప్రసిద్ధి చెందిన వారిని పడవలోకి తీసుకురావడానికి ముందు వారికి ఆతిథ్యం ఇచ్చిన మ్యూజియం వంటి లోపలి భాగాలతో మరియు చారిత్రక వివరాలతో కూడిన ద బెంగాల్ పాడిల్ అనే నౌక ఆ సాయంత్రానికి మరింత ప్రాధాన్యతను చేర్చిందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా అన్నారు.

స్వయం సహాయక సంఘ సభ్యుల సమావేశం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయంసహాయక సంఘ సభ్యులకు మన డబ్బులు మన లెక్కలు పై సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సభ్యురాలికి తన పొదుపు అప్పులపై ఖచ్చితమైన లెక్కలు తెలుస్తాయని, ప్రతి సభ్యురాలు వివరాలు యాప్‌లో డేటా ఎంట్రీ చేయటం ద్వారా



సభ్యురాలికి మెసేజ్ ద్వారా సమాచారం తెలుస్తుంది. ఈ విధానం స్వయం సహాయక సంఘ సభ్యులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు గద్దె రమాదేవి, ఇంచార్జి ఏపిఎంసుజిని, సీసీలు జ్యోతి హుస్సేన్, ఎస్ హెచ్ జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తే ఉగ్ర నరసింహనవుతా

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేయాలని చూస్తే ఉగ్ర నరసింహనవుతానని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హెచ్చరించారు. గోపాలపురం పట్టణంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ వైస్ ఎంపీపీ బాలిన వెంకటేశ్వరమ్మ, శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి గోపాలపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచ్ వింత అమర ప్రసాద్ రెడ్డి తోపాటు వైఎస్ఆర్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా సోమవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గోపాలపురం నియోజకవర్గంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ విధ్వంసం స ృష్టిస్తే సహించేది

లేదన్నారు. శాంతి భద్రత ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని వైసీపీ మూకలను హెచ్చరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించి వారి వివరాలను బహిరంగంగా వెల్లడిస్తామన్నారు. అనంతరం రజక పేటలో బురెడ్డి బంగారయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రెండు లక్షలు సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన వాటర్ ట్యాంకు కు భూమి పూజ చేశారు. ఉపాధి హామీ, 11 లక్షలు నిధులు, పల్లె పండుగ 2.02 లక్షలు నిధులతో నిర్మించిన గోకులం షెడ్లు, గ్రామపంచాయతీ,ఉపాధి హామీ, మండల పరిషత్ నిధులు 15 లక్షలతో నూతనంగా నిర్మించిన కోడ్ నెంబర్ 8 అంగన్వాడీ కేంద్రాన్ని, ఇందిరమ్మ కాలనీలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన కోడ్ నెంబర్ 149 అంగన్వాడి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొర్లపాటి శ్రీరామచంద్రరావు, ఉపాధ్యక్షుడు చిన్న వెంకటేశ్వరరావు జిల్లా మీడియా కోఆర్డినేటర్ రొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం

అనపర్తిలో జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర - అనపర్తి : స్వామి వివేకానంద బోధనలు యువతరాన్ని చైతన్యపరుస్తాయని, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతభాగస్వామ్యం కావాలని ఉత్తరకాశీ అర్వైతాశ్రమ ప్రతినిధి స్వామి సూర్యభాస్కరేంద్ర సరస్వతీ మహరాజ్ అన్నారు. అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్యర్యంలో సోమవారం అనపర్తి వర్తక సంఘం కళ్యాణ మండపంలో జాతీయ యువజనదినోత్సవం , 150 వసంతాల వందేమాతరం వేడుకను ఘనంగా నిర్వహించారు. ముందుగా అతిథులు భరతమాత, స్వామి వివేకానంద చిత్రపటాలకు పుష్పాలు సమర్పించి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వర్యభాస్కరేంద్రసర్వస్వతి మాట్లాడుతూ వందేమాతరం గేయం మనందరికీ గర్వకారణంగా నిలిచింద న్నారు. స్వామి

వివేకానంద సాహిత్యంపై వివేకపథం పేరిట నిర్వహించిన పోటీ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన అనపర్తి మండల పరిధిలోని 60 మంది విద్యార్థులకు, 20 మంది ఉపాధ్యాయులకు జ్ఞాపిక, స్వామీజీ సాహిత్యం, ప్రశంసాపత్రాలను అందించారు. అనపర్తి మండల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అనపర్తి హై స్కూల్ విద్యార్థిని ఎ.శర్వాని, పొలమూరుహైస్కూల్ విద్యార్థిని కళ్యాణి, ధనలక్ష్మి, అనపర్తి జాలికల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ సంజన లకు స్వామి వివేకా సాహిత్య ప్రతిభా పరస్కారం పేరిట ఒక్కొక్కరికి రూ. 1000 నగదు, జ్ఞాపిక, స్వామీజీ సాహిత్యం, ప్రశంసా పత్రాలనుస్వామిజీ చేతుల మీదుగా అందించారు. సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, అనపర్తి సొసైటీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి (దత్తు శ్రీను) వివేకానంద రెడ్డి , ఆనంద్ స్వరూప్, రామక ృష్ణ మిషన్ సమితి సభ్యులు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీల నమోదు ప్రక్రియ, వాటి పరిష్కార మార్గాలను మరింత పటిష్టం చేయాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా, మొత్తం 16 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్‌కు

సంబంధించి 7, రెవెన్యూకి సంబంధించి 2, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 4, అడ్మినిస్ట్రేషన్ కి సంబంధించి ఒకటి, వార్డు సచివాలయాలకు సంబంధించి ఒకటి, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్ వాటికి సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను చూపాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రతి అర్జీకి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపడం ద్వారా ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదారులలో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - సీతానగరం: జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారుల ఇంటి వద్దే సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలో సోమవారం రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో సీఎం సహాయ నిధి ద్వారా వచ్చిన సుమారు 9 లక్షల రూపాయల చెక్కులను బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారుల ఇంటి వద్దే పంపిణీ చేశారు. దీనిలో భాగంగా ఉండేశ్వరపురం,

బొబ్బిల్లంక, ఇనగంటివారిపేట, రామచంద్రా పురం, వంగలపూడి, సీతానగరం, చినకొండేపూడి, కూనవరం గ్రామాల్లో చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సు మేరకు లబ్ధిదారులకు చెక్కులు అందచేశామని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం నిమిత్తం కుటుంబాలు ఆర్థికంగా నష్టపోకుండా ఈ సీఎం సహాయ నిధి చెక్కులు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో సీతానగరం సొసైటీ అధ్యక్షుడు, మట్టా వెంకటేశ్వరరావు, తొర్రిగడ్డ వైస్ చైర్మన్ జగపతి రాజు, నీటి సంఘం అధ్యక్షుడు కొనే శ్రీను, కోసూరి త్రిమూర్తులు రాజు, మట్టా కాపు, కతా సత్యనారాయణ, పెండ్యాల అసెన్ బాబు, పోలిన కృష్ణా, మొదలగు కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వేడుకలో అసాంఘిక కార్యకలాపాలకు సిద్ధమా?

విశాలాంధ్ర - సీతానగరం: నూతన సంవత్సర వేడుకలో అసాంఘిక కార్యకలాపాలకు సిద్ధం అవుతున్న జూదగాళ్లు. మండల వ్యాప్తంగా కొన్ని పెద్ద గ్రామాల్లో డిసెంబర్ 31 తేదీ ఉదయం నుంచి రాత్రి వరకూ అనేక అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారనుంది అనే వాదనలు బలంగా



వినిపిస్తు న్నాయి. ఇప్పటికి కొన్ని గ్రామాల్లో పెద్ద పాత్ర పోషిస్తున్న వారు పార్టీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక పక్క పోలీసు అధికారులు నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని పత్రికల్లో సైతం ప్రకటన విడుదల చేశారు. అయినప్పటికీ అవి ఏవీ మాకు పట్టవు అన్నట్టు కొంతమంది బడాబాబులు తమ పలుకుబడులను వాడుకునే విధంగా పార్టీలకు సిద్ధమవుతున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో నూతన సవంత్సర వేడుకలో ఎవరి పంతం నెగ్గుతుందో అని ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

ఘనంగా భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - నిడదవోలు : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ141వ ఆవిర్భావ దినోత్సవం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రందొర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రం దొర మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య ఉద్యమ కారులు స్థాపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎందరో కాంగ్రెస్ పార్టీకి చెందిన త్యాగమూర్తులు,



మహానుభావులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొని ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం మురళీకృష్ణ, అగర్వాల్ హీరాలాల్, భావన రమేష్ బాబు, బుద్దన లక్ష్మణరావు, షేక్ బషీర్, కాకి కిషోర్, పుచ్చకాయల వరప్రసాద్, ప్రగాళ్లపాటి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు టివిసి ట్రస్ట్ సాయం

విశాలాంధ్ర - కడియం : ఆపదలో ఆదుకోవడాన్ని మించిన ఆత్మ సంతృప్తి మరొకటి లేదని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాదాల విష్ణు చక్రవర్తి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం, కడియం మండలం, దోసలమ్మ కాలనీలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో యాల్లంశెట్టి సముద్రుడు, లక్ష్మి లకు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాదాల విష్ణు చక్రవర్తి సోమవారం ప్రమాద స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. 25 కేజీల బియ్యం, దుప్పట్లు, కొత్త బట్టలు మరియు పదివేల

రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాదాల కృష్ణ కుమార్, కొత్తపల్లి శివాజీ, సాపిరెడ్డి కామేష్, చిరుకూరి రామకృష్ణ, గణేశుల చక్రవర్తి, మార్గాని బలరాం, తూపాటి వరాలు, తూపాటి దుర్గాజీ, గాడి శ్రీను, బత్తుల రవి, బత్తిన శ్రీధర్, చలపరెడ్డి మహేష్, వజ్రపు రామరాజు, కరణం లోవరాజు, పచ్చిపులుసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య విశ్వవిద్యాలయ లియో క్లబ్‌కు బెస్ట్ అవార్డు

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ జిల్లా సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316దీ, రీజియన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ఆదిత్య విశ్వవిద్యాలయ లియో క్లబ్ విశేష ఘనత సాధించింది అని డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. కాకినాడలో నిర్వ హించిన సదస్సులో ఆదిత్య సూరంపాలెంకు "బెస్ట్ లియో క్లబ్" అవార్డు ప్రదానం చేయగా, అదే క్లబ్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్న ప్రొఫెసర్ నులు నరేష్‌కి "బెస్ట్ లియో అడ్వైజర్" అవార్డు లభించింది అని తెలిపారు. లియో క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, గ్రామీణ అభివృద్ధి చర్యలు, యువతలో సేవాభావాన్ని పెంపొందించడంలో లియో క్లబ్ ఆదిత్య సూరంపాలెం చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డులు అందు కున్న సభ్యులు మాట్లాడుతూ, ఈ గౌరవం తమ సేవా ప్రయాణానికి మరింత ప్రోత్సాహం ఇస్తుందని తెలి పారు. ఆదిత్య విశ్వవిద్యాలయ లియో క్లబ్ సాధించిన ఈ అవార్డు విద్యాసంస్థకు, విద్యార్థులకు గర్వ కారణంగా నిలిచిందని ప్రో వైస్ చాన్సలర్ డా ఎ రమేష్ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీన్ డా డి కిషోర్ తదితరులు పాల్గొని లియో క్లబ్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

విశాలాంధ్ర - జగ్గంపేట : నాలుగున్నర సంవత్సరాల నుంచి జగ్గంపేటలో ప్రతివారం అన్నా క్యాంటీన్ పేరుతో కొనసాగుతున్న విషయం విధితమే. దాంట్లో భాగంగా ఈ వారం జగ్గంపేట మండలం రాజుపూడి గ్రామానికి చెందిన స్వర్గీయ జామి రాంబాబు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు జగ్గంపేటలోని అన్నదాన కార్యక్రమ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేఖ బులిరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనదానం మిన్న అని అన్నారు. ప్రభుత్వం వైపు నుంచి అన్నా క్యాంటీన్ వసతి త్వరలో ఏర్పాటు చేయనుందని అయితే ఇప్పటి వరకు టీటీడీ సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అలాగే ప్రస్తుత రెండోసారి ఎంపిక అయిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతి నవీన్ ఆధ్వర్యంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా నిర్విరామంగా జగ్గంపేటలోని సోమవారం వారపు సంత రోజున ఎన్టీఆర్ పేరుతో అన్న క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు వారి ఆర్థిక సహాయంతో కొనసాగుతున్న అన్నదానం ఎంతో మరువలేనిదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, వేములకొండ జోగారావు, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర పాత్ర ఫౌండేషన్ మార్నింగ్ న్యూట్రిషన్ ప్రోగ్రాం ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పట్టణ ప్రాంతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తున్న 71 మున్సిపల్ పాఠ శాలలో చదువుతున్న సుమారుగా 16వేల మంది విద్యార్థులకు ఉద యం పూట పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించే కార్యక్ర మాన్ని సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పాఠశాల విద్యార్థులకు అందించి లాంచనంగా ప్రారంభించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా కాకినాడ పట్టణం మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం పూట నాణ్యమైన, పోషకాలతో కూడిన అల్పాహారం అందించడం అభినందనీయమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. రోజు ఉదయాన్నే పిల్లల ఆకలిని తీర్చడంతో పాటు తరగతులు ప్రారంభమయ్యే ముందు పోషకాహారాన్ని భుజించడం విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేశ్, అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు వైకుటేశ్వర దాస తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సంప్రదాయాలు, సంస్కృతులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - పెదపూడి : గ్రామీణుల్లో ఉన్న ప్రతిభ, సృజ నాత్మ కతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దోహద పడతా యని పెద పూడి ఎస్సై ఎస్ తులసి రామ్ అన్నారు. పెదపూడి గ్రామం లో దివం గత భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవ న్రామ్ యూత్ అధ్వర్యంలో క్రిస్మస్ వేడుక, మహి ళలకు ముగ్గుల పోటీలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై తులసిరామ్, సర్పంచ్ కలవల కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు వల్లూరి మరియమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 40 మంది మహిళలు పాల్గొనగా వారిలో ఐదుగుర్ని విజేత లుగా ఎంపిక చేసి, వారికి ఎస్సై, అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజే శారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలే షన్ బహుమతులు అందజేశారు. ఎస్సై తులసిరామ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం ప్రపంచ మానవాళికి ఒక గొప్ప పండుగ దినంగా అభివర్ణించారు. సంస్కృతి, సంప్రదాయాలతోపాటు ఆటలను ప్రోత్సహించాలన్నారు. న్యాయ నిర్ణేతగా స్థానిక వెంకట సాయి మెడికల్ షాపు నిర్వా హకుడు చందవోలు రామ కృష్ణ వ్యవహరించారు. పెద్దలు, యూత్ పాల్గొన్నారు.

ప్రకటన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , చెయ్యేరు గ్రామం, అగ్రహారం, డోర్ నెంబర్: 6-57 నివాసులైన **యనమదల వీర వెంకట రమణారావు, తండ్రి నారాయణ** వ్రాయించి ఇచ్చిన ప్రకటన. నా తల్లి **యనమదల ఆదిలక్ష్మి భర్త నారాయణ (లేట్)**, డోర్ నెంబర్ 6-57, చెయ్యేరుగ్రామం, అగ్రహారంలో మా ఇంటి వద్ద **ది.15-12-1996**న మరణించారు . వీరి మరణం ప్రభుత్వ రికార్డులలో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

యనమదల వీర వెంకట రమణారావు,
తండ్రి నారాయణ, అగ్రహారం, చెయ్యేరు గ్రామం, కాట్రేనికోన మండలం

విశాలాంధ్ర గోదావరి కాకినాడ జిల్లా

మంత్రి సుభాష్ చొరవతో కోటిపల్లి రేవు పునః ప్రారంభం

విశాలాంధ్ర - రామచంద్రపురం : బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ముఖ ద్వారమైన కోటిపల్లి రేవు ఎట్టకేలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో పునః ప్రారంభమైంది. సోమవారం కోటిపల్లి రేవు పంటును కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం రేవు నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. గోదావరి ఉధృతి, ఇతర సాంకేతిక కారణాలవల్ల రేవు రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంబంధిత అధికారులతో చర్చించి రేవు పునః ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పూజలు నిర్వహించి కోటిపల్లి రేవును వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. రేవు పున: ప్రారంభంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంకు వెళ్లే వారు తక్కువ సమయంలోనే చేరుకోవచ్చు. సుభాష్ చొరవుతో రేవు పునః ప్రారంభమైందంటూ స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేవు నిర్వాహకులు రేవు శ్రీను, కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, పెమ్మాడి సత్తిబాబు, రవ్వా భూషణం, వెంకటేష్ తడాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దందా...ఎమ్మార్పీకి మించి ధరలు

- గ్రామాల్లో బెల్ట్ షాపులు...
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ

విశాలాంధ్ర - సామర్లకోట : మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి మద్యం ధరలు పెంచి దోచుకుంటున్నారు. సామర్లకోట పట్టణ మరియు మండల పరిధిలో మద్యం షాపు యజమానులు ఎమ్మార్పీ ధరలను పక్కనపెట్టి ఇష్టానుసారంగా ధరలు పెంచుతూ ప్రజల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎంఆర్పికే అమ్మాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్న ఒక్కో బ్రాండ్ దగ్గర రూ.20 చొప్పున అదనంగా వసూలు చేయడమే కాకుండా డిమాండ్ ఎక్కువగా ఉన్న బ్రాండ్లపై మరింత ధరలు పెంచి విక్రయించడం గమనార్హం. ఈ మద్యం సిండికేట్ వలన అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నందున అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు, సామర్లకోట ఎమ్మార్వో కొవ్వూరు చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తూ ఒక్కో బాటిల్ పై రూ.20 పెంచి అమ్మకాలు జరపడం వల్ల మద్యం అలవాటు ఉన్న రోజు కూలీలు ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే అధికారులు స్పందించాలని ఎమ్మార్వోకి విన్నవించారు. సమయపాలన ఎక్కడ...మద్యం షాపులు ప్రభుత్వ నిబంధన ప్రకారం సమయపాలన పాటించాల్సి ఉండగా ఎక్కడా కూడా సమయపాలన అమలు జరగడం లేదు. ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మద్యం షాపు విక్రయాలు అనుమతులు ఇచ్చిన ఆ తరువాత షట్టర్లు మూసి లోపల నుంచి అమ్మకాలు సాగిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఎప్పుడు పడితే

అప్పుడు అనధికార మద్యం విక్రయించడం వల్ల మద్యం దొరకడం వల్ల మందుబాబులు మద్యం సేవించి నివాస ప్రాంతాల్లో అలజడులు సృష్టించడమే కాకుండా అశాంతి నెలకొంటుందని మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు గుంపులుగా చేరి ప్రయాణికులకు, విద్యార్థులకు, మహిళలకు అసౌకర్యానికి గురి చేస్తున్నారని పట్టణ మండల ప్రజలు వాపోతున్నారు. బెల్ట్ షాపుల బీభత్సం. సామర్లకోట మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమ బెల్టు షాపుల నిర్వహిస్తున్నారు. ఆ బెల్ట్ షాపుల్లో ఎంఆర్పి ధరపై అదనంగా 30 రూపాయల నుండి 50 రూపాయల వరకు కొన్ని కొన్నిచోట్ల ఇంకా అధికంగానూ డబ్బులు వసూలు చేస్తున్నారు. అవసరాన్ని ఆసరాగా చేసుకుని మందుబాబులను దోచుకుంటున్నారు. బెల్ట్ షాపులు ప్రభావంతో మద్యానికి అలవాటు పడినవారు అధిక ధరలు చెల్లించలేక కుటుంబాలు వీధిని పడుతున్నాయి. ఇళ్లల్లో గొడవలు ఆర్థిక ఇబ్బందులు మహిళలు పిల్లలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. గ్రామాల్లో శాంతిభద్రతలకు బెల్టు షాపులు ముప్పుగా మారాయని గ్రామస్తులు చెబుతున్నారు. పర్మిట్ రూము అనుమతి లేకుండానే సిట్టింగులు. మద్యం షాపులు నిబంధనల ప్రకారం టేక్ అవే విధానంలో మాత్రమే అమ్మకాలు జరపాల్సి ఉండగా ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ షాపులు వద్దే కుర్చీలు బెంచీలు వేసి మంచినీళ్లు, గ్లాసులు, డ్రింకులు, సోడాలు, చికెను, గుడ్లు, స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఎక్సైంజ్ చట్టం ప్రకారం పర్మిట్ రూమ్ లైసెన్స్ లేకుండా సిటింగులు ఏర్పాటు చేయడం నేరమని స్పష్టంగా ఉన్నప్పటికీ ఎక్సైంజ్ అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమాలు జరుగుతున్నట్లు కనిపిస్తుంది అంటున్నారు. తాగి పారేసిన ప్లాస్టిక్ గ్లాసుల చెత్త ఎక్కడికి అక్కడ పేరుకుపోవడంతో మున్సిపాలిటీకి, ఆయా పంచాయితీలకి భారంగా మారుతుంది. ఈ అక్రమ సిటింగుల్లో షాపులో మద్యం సేవించిన తర్వాత రోడ్డుపైకి వచ్చి మందుబాబులు వీరంగంతో మహిళలు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడడమే కాకుండా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఇదంతా ఒక ఎత్తు అయితే తాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి మద్యం సేవించిన వ్యక్తితో పాటు జాగ్రత్తగా నడిపే వాహనదారులు కూడా చనిపోతున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైంజ్ అధికారులు ఎంఆర్పి ధరలకే మద్యం విక్రయాలు జరిగేలా చూడాలని, మండలంలో బెల్ట్ షాపులను నివారించాలని, అక్రమ మద్యం సిట్టింగ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి నిబంధనలు అమలు చేసి సంబంధిత మద్యం షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- తొలిరోజే నూరు శాతం పింఛన్ల పంపిణీకి అధికారులు కృషి చేయాలి
- కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : 2026 జనవరి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా 2026 జనవరి నెల 1వ తేదీ ఆంగ్ల నూతన సంవత్సరం కారణంగా పింఛనుదారులకు ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న సొమ్ము పంపిణీ చేసేందుకు ప్రతిష్ట ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో 2026 జనవరి నెలకు సంబంధించి కాకినాడ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,70,550 మందికి రూ.117.94 కోట్లు పంపిణీకి సర్వం సిద్ధం చేశామన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామని, జిల్లాలో 2026, జనవరి నెలలో కొత్తగా 448 స్పోజ్ పింఛన్లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బుధవారం ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయం సిబ్బంది పింఛనుదారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేస్తారన్నారు. తొలి రోజే నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యలు పట్టించుకోరా...!

- ఆదాయ వనరులపై నిర్లక్ష్యమేలా..!
- అధికారులపై కౌన్సిల్ గరం...గరం
- వాడీవేడిగా పెద్దాపురం మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర - పెద్దాపురం : పట్టణంలో ప్రజా సమస్యలపై మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోదా అంటూ పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ గళమెత్తింది. పురలపాలక సంఘం సర్వ సభ్య సాధారణ సమావేశం సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసమంగతయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మట్లాడుతూ స్థానిక మెయిన్ రోడ్డు ఏడవ

వార్డులో వినాయక గుడి వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చెయ్యాలన్నారు. మున్సిపాల్టి సోలార్ సిస్టమ్ను వినియోగించుకోవడం వల్ల మున్సిపాల్టికి లక్షల్లో ఆదాయం సమకూరు తుందన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్కి నిధులు వెచ్చించి సక్రమంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. కౌన్సిలర్ యర్రా శ్రీను మాట్లాడుతూ ఎల్ ఆర్ఎస్ నిధులుతో చేపట్టే వర్కులు టెండర్లు పిలు స్తున్నా కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని, వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. కౌన్సిలర్ కనకదుర్గ మాట్లాడుతూ వార్డుల్లో డ్రెయిన్లు పూడిక తీత చేప ట్టాలన్నారు. వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ మాట్లా డుతూ పట్టణంలో వీధి లైట్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని ఇంజినీరింగ్ అధికారులు వీధి లైట్ల నిర్వ హణ, పట్టణంలో పూర్తి చేయాల్సిన అభివృద్ధి పను లపై చర్యలు చేపట్టాలన్నారు. అనం తరం పలు అంశాలపై వాడివేడి చర్చ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, ఏఈ సధాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ. ఆయా విభాగాల అధికారులతో పాటు కౌన్సిలర్లు విడదాసరి రాజా ముప్పన శ్యామలాంబ, పేరింశెట్టి అంబిక, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నాసిరకంగా కల్వర్టు నిర్మాణ పనులు

పనులను అడ్డుకున్న జనసేన నాయకులు, స్థానికులు

విశాలాంధ్ర - సామర్లకోట : కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి ధ్యేయంగా సామర్లకోట పట్టణ పరిధిలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టు నిర్మాణ పనులను చేపడుతున్నారు. కాగా పలు ప్రాంతాల్లో చేపట్టిన పనులను సంబధిత కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేపడుతున్నారన్నా ఆరోపణలు ఉన్నాయి. తాజాగా 14వ వార్డు జగదీశ్వర స్వామి ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న పనులు ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చును. కల్వర్టుకు సంబంధించిన గోడను సుమారు అడుగు పైబడి చేపట్టాల్సి ఉండగా కేవలం 6 నుండి 8 అంగుళాలు మాత్రమే నిర్మించారు. సోమవారం కల్వర్టు స్లాబ్‌కి సంబంధించి నాసిరకంగా ఉన్న 8 ఏంఏం వంటి ఊచలతో నిర్మాణాలు చేపడుతుండగా స్థానిక జనసేన నాయకులు, స్థానికులు పనులను నాణ్యత లేని పనులను అడ్డుకుని నిలుపుదల చేసి, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై జనసేన నాయకులు అల్లం అయ్యప్ప, కానూరి పవన్ కుమార్, సందక వీరబాబు, అమలదాసు దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అధికారుల అజమాయిషి లేకపోవడం వలన నాణ్యతలేని నిర్మాణాలు కాంట్రాక్టర్లు చేపడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు కల్వర్టు నిర్మాణం పనులను పరిశీలించి నాణ్యతగా కూడిన పనుల చేపట్టాలని డిమాండ్ చేశారు.

చందనం అలంకరణలో పాండురంగ స్వామి

విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం మెయిన్ రోడ్‌లో ఈశ్వరమ్మ ఆలయం వద్ద వేంచేసి ఉన్న శ్రీ రుక్మాంబ సమేత పాండురంగ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకా దశి పర్వదినం సందర్భంగా పాండు రంగ స్వామి వారు చందనం అలంకరణతో విశేష దర్శనం ఇవ్వనున్నారు. మంగళవారం తెల్లవారుజామున 4.30 నిమిషాలకు స్వామివారి పూజా కార్యక్రమం ప్రారంభం తరువాత ఉదయం 6.30 నిమిషాలు నుండి ఉత్తర ద్వారం నుండి స్వామివారి దర్శనం ఇస్తారు. కావున భక్తులందరూ స్వామివారి యొక్క ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందవలసిందిగా కోరారు.

కూటమి పాలనలో వాడపల్లి అభివృద్ధి వేగవంతం

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్‌గా ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), మరొక 18 మంది సభ్యులతో దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), టీడీపీ జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్, ఎమ్మెల్యే సత్యానందరావు తదితరులు మాట్లాడుతూ వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నూతన ధర్మకర్తల మండలి పనిచేయాలని కోరారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ వైభవం విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమలలా అభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన ఎంపీ గంటి హరీష్ మధుర్‌తో కల్సి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ఎంపీ హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఏపీ బిల్డింగ్ అడ్వైసరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్య నారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, ఆకుల రామకృష్ణ, యువనాయకులు బండారు సంజీవ్ తదితర నాయకులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా నూతన పాలక మండలి సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, "ఏడు శనివారాల వెంకన్న వైభవం రోజు రోజుకూ విశ్వవ్యాప్తం అవుతోంది. తిరుమల తరువాత మరో తిరుమలలా వాడపల్లి ఆలయం అభివృద్ధి చెందుతుంది" అని అన్నారు. కూటమి ప్రభుత్వం టెంపుల్ టూరిజం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. 19 మంది పాలక మండలి కార్యవర్గంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజు, సభ్యులుగా చలు మూరి రాంబాబు(ఆచంట), గంగవరపు పద్మావతి (ఒంగోలు), కాసా చాముండేశ్వరి(కేతరాజుపల్లి), కొల్లు బోయిన శ్రీనివాసరావు(పెద్దాపురం), పెందెం కుమారి (ర్యాలి), పెండ్యాల భవాని(పాలకొల్లు), సలాది నాగేశ్వరరావు(పెదపళ్ల), సరళ సరిత (మోడేకుర్రు), ఏపుగంటి విజయ కుమారి(వాడపల్లి), చింతపల్లి సత్యనారాయణ(మోడుకుర్రు), తమ్మన సాయి ప్రసాద్(కొత్తపేట), ఎల్లమల్లి చంద్రకుమారి (కొత్తపేట), కొండపల్లి రామచంద్రరావు(తెలంగాణ), శిష్టా సూర్య కుటుంబరావు(ఆత్రేయపురం), దళపర్తి శ్రీలక్ష్మి(కృష్ణా జిల్లా పామర్రు), గోసాల అప్పలనరస (పాయకరావుపేట), ఆలయ ఎక్సఆఫీసియోగా వాడపల్లి సుందర శేషవతారం (వాడపల్లి), ప్రత్యేక ఆహ్వానితులుగా మసకపల్లి త్రిమూర్తులు(వానపల్లి), చేత దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకమండలికి ఎమ్మెల్యే బండారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన వాడపల్లి పాలకవర్గం నియామకం ఈనాడు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించింది అంటేనే ఆలయ వైభవం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పాలక వర్గ చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజును నియ మించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్ర బాబు ఒప్పుకుని వానపల్లికి చెందిన మసకపల్లి త్రి మూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారని, అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. అనంతరం సెల్ఫీ పాయింట్‌గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమర యోధుల స్థూపాన్ని ప్రారంభించారు. రూ.80 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏపీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌ను ప్రారంభించారు. రూ.20 లక్షలతో నిర్మిం చిన జలప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు. రూ.9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్‌ను ప్రారంభించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా వాడపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

విశాలాంధ్రతో ప్రత్యేకమైన అనుబంధం

2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ హరీష్

విశాలాంధ్ర - అమలాపురం : విశాలాంధ్ర దినపత్రికతో తమ కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందని తన తండ్రి దివంగత లోక్ సభాపతి జీఎంసి బాలయోగి విశాలాంధ్ర దినపత్రికను ఇష్టపడి చదివే వారిని కమ్యూనిస్టు యోధుల చరిత్రలను ఆయన చదివి స్ఫూర్తి పొందే వారిని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. సోమవారం సాయంత్రం ఎంపీ కార్యాలయంలో విశాలాంధ్ర 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎంపీ హరీష్ మాధుర్ ఆవిష్కరించారు. మల్టీకలర్ క్యాలెండర్ ఆకట్టుకుంటుందని హరీష్ మాదుర్ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, విశాలాంధ్ర బ్యూరో దేగల సత్యప్రసాద్, అమలాపురం స్టాఫ్ రిపోర్టర్ కొండేపూడి సత్యనారాయణ, విశాలాంధ్ర రిపోర్టర్లు మట్టపర్తి రవీంద్రనాథ్, కోళ్ల దుర్గాప్రసాద్, గుబ్బల హరిబాబు, అయితా బత్తుల శీను బాబు, కాకినాడ రూరల్ రిపోర్టర్ కుమార్ పాల్గొన్నారు.

సర్పంచ్ గౌస్ మొహిద్దీన్‌కు సేవారత్న అవార్డు

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు గ్రామ సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ డాక్టర్ అబ్దుల్ కలామ్ సేవారత్న అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయనకు ప్రశంసా పత్రం, షీల్డు, పతకం అందించారు. సర్పంచ్‌గా తాను ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా సేవారత్న అవార్డు అందించారని చెప్పారు. అవార్డు అందుకున్న సర్పంచ్ గౌస్ మొహిద్దీన్‌ను పలువురు అభినందించారు. అతనికి పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అమెరికా లూధియానా యూనివర్సిటీ తనకు ఈ అవార్డు అందించిందని గౌస్ మొహిద్దీన్ గురువారం తెలిపారు. అఖిల భారతీయ ప్రతిభా మహా సమ్మేళన్ ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రదానం జరిగిందన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

- సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు
- దాళ్వా సాగుకు పూర్తిస్థాయిలో నీరందిస్తాం
- సొసైటీ అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం నియోజవర్గంలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు ప్రస్తుతం సహకార సంఘాల్లో అందుబాటులో ఉన్నాయని దేవగుప్తం సహకార సంఘం అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు, గూడాల సహకార సంఘం అధ్యక్షులు పోలిశెట్టి భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నియోజవర్గంలోని చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలోనే వీటిని రైతులకు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. అలాగే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దాల్వా వరి సాగుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని వారు రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు సొసైటీల ద్వారా ఈ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు.

వీరేశ్వర స్వామి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఐ పోలవరం : మురమళ్ల గ్రామంలో నిత్యకళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న, మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి 2026 సంవత్సర నూతన కెలాండేర్‌ను సోమవారం ముమ్మిడివరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమిషనర్ మరియు కార్యానిర్వాహణాధికారి వి సత్యనారాయణతో కలిసి మురమళ్ల క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యానిర్వాహణాధికారి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయంలో జరిగే నిత్య, మాస, వార్షిక పూజా వివరాలు, స్థల పురాణంతో పాటు నిత్య కళ్యాణం తారాబలాల పట్టిక విపులంగా అందించినట్లు తెలిపారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్‌లు, ధర్మ కర్త మండలి సభ్యులు, అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు, అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ, ఉండి దత్తు శర్మ, వేద పండితులు గంటి సుబ్రమణ్య శాస్త్రి, స్వస్తి వాచకులు నాగాభట్ల రవి శర్మ, ఆలయ పర్యవేక్షణ అధికారి కతారి శ్రీనివాసరాజు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సారా కేసులో ముద్దాయికి ఒక సంవత్సరం జైలు, రూ.10,000 జరిమానా

విశాలాంధ్ర - కాకినాడ : 29వ తేదీన స్పెషల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఫర్ ప్రొహిబిషన్ ఓ ఎక్సైజ్, కాకినాడ శ్రీమతి ఆనం నాగ మల్లీశ్వరి నాటు సారాయి కేసులో పట్టుబడిన కాకినాడ అర్బన్ మండలం, కొత్త కాకినాడకి చెందిన కొనాడ ముత్యాలు, అనే వ్యక్తికి ఒక సంవత్సరం జైలు, 10,000 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మే2, 2020న కొనాడ ముత్యాలు, తండ్రి : అప్పారావు, నివాసం : కొత్త కాకినా, కాకినాడ అర్బన్ మండలం అనే వ్యక్తి 20 లీటర్ల నాటు సారాయిని ఆక్టివ స్కూటీ పై రవాణా చేస్తు కాకినాడ రూరల్ మండలం, లైట్ హౌస్ సూర్య రావు పేట గ్రామంలో ప్రొహిబిషన్ ఓ ఎక్సైజ్ ూజ ఎన్ఫోర్స్మెంట్ కాకినాడ, సబ్-ఇన్స్పెక్టర్ +వీ మోహన రావు వారికి పట్టుబడగా అతనిని అరెస్టు చేసి నెరపు సొత్తును స్వాధీన పరుచుకొని కేసును కాకినాడ నార్త్ స్టేషన్‌కు వశపరచగ కాకినాడ నార్త్ స్టేషన్ క్రైమ్ నెం: 96/2020గా కేసు నమోదు చేసి అతని పై కాకినాడ నార్త్ స్టేషన్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె రామ మోహనరావు ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధిక వాదన విని పించగా స్పెషల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఫర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, కాకినాడ ఆనం నాగ మల్లీశ్వరి సోమవారం అతనికి ఒక సంవత్సరం జైలు, 10,000 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పుని చ్చారు. నాటు సారాయి అమ్మకం, తయారీ, రవాణా చేసిన వారి పై కఠినంగా వ్యవహరిస్తామని కాకినాడ నార్త్ స్టేషన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామ మోహనరావు ప్రకటనలో తెలియచేశారు.

చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన గుత్తులసాయి, గంధం పల్లంరాజు తదితరులు సోమవారం అమరావతిలోని సీఎం కార్యాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నేతలు ముఖ్యమంత్రితో అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ గణేష్, తాడి నరసింహారావు తదితరులు వున్నారు.

అంతర్వేది కళ్యాణానికి అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కళ్యాణోత్సవం ప్రధాన మతపరమైన ఉత్స వాలలో ఒకటి కావడంతో, అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాస్థాయి అధికారులు ధర్మదాయ శాఖ అధికారులతో మూడో దఫా సమావేశం నిర్వహించి అంతర్వేది కళ్యాణ ఉత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత ర్వేది శ్రీ లక్ష్మీనర సింహ స్వామివారి దివ్య కళ్యాణోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సమన్వయం వహించాలన్నారు. భక్తుల తాకిడి రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్, పార్కింగ్, శానిటే షన్, తాగునీటి, విద్యుత్, వైద్య సేవలు, అగ్నిమాపక సౌక ర్యాలపై శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ రూపొందిం చాలన్నారు. జనవరి 28 కళ్యాణోత్సవం, 29 రథోత్సవం ఫిబ్రవరి 1 చక్రస్నానం, ఫిబ్రవరి 2 తేపోత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ విభాగం లైటింగ్ ఏర్పాట్లు బార్కేటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ తాత్కాలిక మరుగుదొడ్లు త్రాగునీరు సౌలభ్యం కల్పించాలని ఆర్ అండ్ బి బస్సులు అంతర్వేది వరకు చేరుకునేలా రహదారిని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. రెండు రాష్ట్ర విపత్తుల స్పందనా దళాలు భక్తుల భద్రత రక్షణ కొరకు బీచ్ నందు దేవాల యం వద్ద నియమించాలన్నారు. మూడు క్యూ లైన్‌లో వద్ద భద్రతా చర్యలు చేపట్టి భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా దేవుని దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు స్వీకరణ ప్రక్రియలు సజావుగా చేపట్టాలన్నారు. ఎక్సైజ్ శాఖ జనవరి 26నుండి ఐదు రోజులపాటు మద్యం షాపులకు సెల వులను ప్రకటించాలన్నారు. పోలీసు, రవాణా, ఆరోగ్య, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖలు పరస్పర సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భద్రతా చర్యలు, శుభ్రత, లైటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రసంగిస్తూ ఈ ఉత్సవాలకు 1500 మంది పోలీస్ సిబ్బందిని నియమించారని, ఆర్డీవో కే మాధవి మాట్లాడుతూ ఈ కళ్యాణోత్సవం ద్వారా జిల్లాకు, అంతర్వేది ఆలయానికి ఉన్న గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయా న్ని ప్రతి బింబించేలా అన్ని శాఖలు సమన్వయంతో అత్యుత్తమ నిర్వ హణకు కృషి చేయాలన్నారు. పారిశుధ్య ఏర్పాట్లు పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు. దేవాలయంలో ప్రవే శం బయట మార్గాల వద్ద అసౌకర్యం లేకుండా చూడాలని. కళ్యాణం రోజు శ్రీ స్వామివారి కళ్యాణోత్స వాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు భక్తుల తాకిడిని బట్టి అవస రమైనన్ని ఎల్ఈడీ స్క్రీన్లు వసతులు కల్పించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జేసీ నిశాంతి, ఆర్డీవోలు పి శ్రీకర్, టి అఖిల, డిఎస్పి మురళీమోహన్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారమివ్వడమే లక్ష్యం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 27,28,29,30,31, డివిజన్లకు సంబంధించి అన్నదాన సమాజంలోనూ ప్రజాధర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ స్మార్ట్ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కారం మార్గాలు చేపట్టడం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, నగర అభివృద్ధి, మౌలిక వసతులు, త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర అంశాలపై ఫిర్యాదులు తగ్గు ముఖం పట్టాయని అన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత పెన్షన్, ఇళ్ల స్థలాల కోసం పిర్యాదులు అధికంగా వస్తున్నాయని వాటిని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ప్రజా సమస్యలపై నేరుగా స్పందించడానికి ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, టిపిఆర్ఓ శైలజ, డిసిపి కృష్ణారావు, డి కనకారావు, స్థానిక కూటమి శ్రేణులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, ూఖ రహీం బాబు, గుజ్జు దుర్గ లక్ష్మణరావు, బంగారు సూర్యావతీ సత్యనారాయణ, చింతలపూడి రవి, రిక్క లక్ష్మి, పొంగ బుజ్జి, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి బూరయ్య, కోడూరి పెద్ద, రెడ్డనం సత్తిబాబు, నేమాని సత్యనారాయణ, చిట్టిబాబు, మనోహర్ గుప్తా, అమలకంటి బలరాం, పొంగా సత్య, గబ్బర్ సింగ్, బాక్సర్, తోట రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానమివ్వాలి : జేసీ

విశాలాంధ్ర - కాకినాడ : అర్జీదారుల సంతృప్తికరమైన పరిష్కారాలు ఇచ్చేలా అధికారులు పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లాస్థాయి కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద గ్రీవెన్స్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మనీషా, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్ శ్రీధర్, డీఎంహెచ్ఓ జె నరసింహ నాయక్, కాకినాడ డివిజన్ అభివృద్ధి అధికారి పి వాసుదేవరావు తదితర అధికారుల కాకినాడ జిల్లా చుట్టు పక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్ల మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలపై మొత్తం 400 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లా డుతూ ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు నాణ్యమైన పరిష్కరం చూపాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవడానికి ౹1100౹ నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జీదారులు, తమ అర్జీలను వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని జేసీ అపూర్వ భరత్ తెలిపారు. పెరిగిపోతున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ జరుగుతున్న భవనం పై అంతస్తులో ప్రత్యేకమైన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రెవెన్యూ క్లినిక్ పేరిట ఏర్పాటు చేశారు. దీనికి అధిక సంఖ్యలో అర్జీదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఆధ్యాత్మిక శోభతో ముస్తాబైన వెంకటేశ్వర ఆలయం

- ఉదయం 5 గంటల నుంచే ఉత్తరద్వార దర్శనం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ధనుర్మాసంలో వచ్చే పవిత్రమైన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులకు స్వాగతం పలికేలా భవ్యంగా ముస్తాబైంది. మంగళవారం ఉదయం 5 గంటల నుంచి స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ పర్వదినాన స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. స్థానికంగా లభ్యమయ్యే బంతి, చామంతి పూలతో పాటు బెంగళూరుకు చెందిన అరుదైన పుష్పాలు, పత్రాలతో ఆలయాన్ని కళాత్మకంగా తీర్చిదిద్దారు. పుష్పాల అలంకరణతో ఆలయ ప్రాంగణమంతా కనుల పండువగా, ఆధ్యాత్మిక శోభతో కళకళాడిపోతోంది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. దర్శనం, క్యూలైన్లు, భద్రత, ప్రసాద పంపిణీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సోమవారం నాడు దేవస్థాన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం అత్యంత వైభవంగా జరిగింది. మరుసటి రోజే ముక్కోటి ఏకాదశి రావడం వల్ల నూతన పాలకమండలిలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో ఈ పర్వదిన ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మొత్తంగా, ముక్కోటి ఏకాదశి సందర్భంగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల సందడితో, పుష్పాల శోభతో, ఆధ్యాత్మిక వైభవంతో మరింత వెలుగొందనుంది.

ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు

వైసీపీ నేత మురళీ రాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : నూతన సంవత్సర వేడుకలకు అందుబాటులో ఉండటం లేదని తెలియజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీనేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల రానున్న కొత్త సంవత్సరం వేడుకలు నిర్వహించడం లేదని తాను అందుబాటులో ఉండటం లేదని మురళి రాజు తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో కొత్త సంవత్సరం ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు.

మీకోసం కార్యక్రమంలో మూడు అర్జీలు

విశాలాంధ్ర - రామచంద్రపురం : రామచంద్రపురం నియోజకవర్గం రెవెన్యూ డివిజినలు అధికారి కార్యాల యంలో సోమవారం మీకోసం కార్యక్రమంలో 3 అర్జీలు వచ్చాయి. 1. రామచంద్రపురం మండలం పెద్ద తాళపాలెం గ్రామం నుండి వృద్దాప్యపు ఫించన్ ఇప్పించాలని, 2. రామచంద్రపురం మండలం కొత్తూరు గ్రామం నుండి వితంతు ఫించన్ ఇప్పించాలని, 3. రామచంద్రపురం నుండి కిడ్ని సమస్యతో బాధపడు తున్నారని ఫించన్ మంజూరు చేయలసిందిగా వచ్చాయని ఆర్డీవో అఖిల తెలిపారు.

రైలు ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు తరలింపు

విశాలాంధ్ర - సామర్ల కోట : అనకాపల్లి జిల్లా యలమంచిలి రైల్వే స్టేషన్లో టాటా నగర్ రైలులో ప్రమాదం జరిగి రెండు బోగీలు దగ్ధం కావడంతో బి1, ఎం2 బోగీల్లో ప్రయా ణిస్తున్న ప్రయాణికులను మూడు ఆర్టీసీ బస్సుల్లో సామర్లకోట రైల్వే స్టేషన్కు సురక్షితంగా తరలించి వారికి ఆర్టీసీ బస్సులోనే రైల్వే అధికారులు అల్పాహారం, నీరు, టీ, స్నాక్స్ వంటివి అందించారు. సామర్లకోటకు తీసుకొచ్చిన తర్వాత కాకినాడ, విశాఖపట్నం నుండి ఏసి భోగిలను తీసుకుని వచ్చి అదే టాటా నగర్ రైలుకు సామర్లకోటలో మూడు ఏసీ భోగిలను జత చేసి సురక్షితంగా ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు తరలించారు. రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ ప్రయాణికులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ ప్రయాణికులకు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు అమలకంటి (నీలిమ)శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ రైల్వే ప్రమాదానికి గురైన ప్రయాణికులను తరలించడం భోగిలు ఏర్పాటు చేయడంలో తదితర రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొవ్వూరు సెక్టార్ మీటింగ్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : మండలంలోని తూరంగి రవీంద్ర నగర్ అంగన్వాడి స్కూల్‌లో కొవ్వూరు సెక్టార్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వై లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ స్కూల్లో నూరుశాతం అటెండెన్స్, గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే సామాన్లలో ఏదైనా నాణ్యతలోపం ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని ఆమె తెలి పారు. ఈ సందర్భంగా స్కూల్ నందు ఏదైనా లోపాలు ఉన్నట్లయితే మాకు తెలియజేస్తే చిన్న సమస్యలు అయితే కూటమి నాయకులు పరిష్కరిస్తామని బిల్డింగ్, మరమ్మతులు, ప్రహరీ గోడల నిర్మాణాలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని జనసేన మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము తెలియజేశారు. రాబోయే కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని తేజ, స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సింహాచలం, జనసేన నాయకులు, మండల వైస్ ప్రెసిడెంట్ అద్దంకి వీరబాబు, ఆకులమని, శేఖర్, గంగా, రాజా, రామ్ లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరిత్యా నేరం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని పిఠాపురం మండల లీగల్ సర్వీస్ అథారిటీ ప్యానెల్ అడ్వకేట్ దాసరి రమేష్ బాబు, వాసంశెట్టి అప్పారావు, పారా లీగల్ వాలంటర్ నూలు వరలక్ష్మి తెలిపారు. మూలపేట గ్రామంలో సోమవారం షిలో చర్చ్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు కేసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని లాయర్లు మాట్లాడుతూ. ప్యానెల్ అడ్వకేట్ రమేష్ బాబు మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అన్నారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాబారం, నేరమని తెలియజేశారు. చిన్నతనంలో బాల్య వివాహాలు చేయడం వలన శారీరకంగా, మానసికంగా పరి ప్రకృతి చెందని అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా బాల్య వివాహం చేసిన తల్లిదండ్రులు, గార్డియన్లు, పెళ్లి నిర్వహించిన పూజారి అందరికీ రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని అన్నారు. పిల్లల హక్కుల గురించి మాట్లాడుతూ బాల్య వివాహం అయిన పిల్లల కోరిక మేరకు కోర్టులో ఆ వివాహాన్ని రద్దు చేసుకునే హక్కు ఉందని తెలిపారు. బలవంతం, అపహరణ, అక్రమ రవాణాతో జరిగే వివాహం పూర్తిగా చెల్లదని సమాజం బాధ్యతను గుర్తించే విధంగా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన వెంటనే 1098 చైల్డ్ లైన్‌కు లేదా దగ్గరగా ఉన్న పోలీస్ స్టేషన్‌కు, చైల్డ్ మ్యారేజి ప్రొఫెషన్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుందని చట్టాన్ని గౌరవించి పిల్లల హక్కులు కాపాడుదాం అని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటర్ నూలు వరలక్ష్మి, చర్చ్ ఉపాధ్యక్షుడు వాసంశెట్టి ఈడో లొండలు, కోశాధికారి స్థాయానందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి : సీఐ

విశాలాంధ్ర - జగ్గంపేట : వాహనాలపై ప్రయాణించేవారు ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జగ్గంపేట సిఐ వైఆర్కే శ్రీనివాస్ వినూత్న కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన యమ, చిత్రగుప్త వేషాలతో వాహనంపై పలు రకాల నినాదాలను వ్యక్తపరుస్తూ భయంకరమైన భాషా ధ్వనితో చూపుతో ప్రజలను భయపెట్టి ప్రమాదాలకు దూరంగా ఉండటానికి ప్రయత్నం చేశారు. వేగం కంటే ప్రాణం మిన్న, హెల్మెట్ లేని ప్రయాణాలు ప్రాణానికి ముప్పు, ముందు చూపు లేకుండా రహదారులు క్రాస్ చేయకూడదని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరు ఒక్కరు అయిన, ఇద్దరు అయినా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాల న్నారు. ప్రజల ప్రాణం విలువ తెలుసుకొని ప్రాణాలను కాపాడుకోవడానికి జగ్గం పేట సీఐ వైఆర్కే శ్రీనివాస్ పడుతున్న ఆవేదన, ఏర్పాటు చేస్తున్న పలు కార్యక్ర మాలు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండల ప్రజలకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది.

బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా ఎస్.ఆర్.కె.ఆర్ విద్యార్థినులు

విశాలాంధ్ర -భీమవరం: విజయవాడ వి.ఆర్.సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జేఎన్టీయూకే ఇంటర్ కాలేజీఏట్ సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఎస్.ఆర్.కె..ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ టీం విన్నర్స్ గా నిలిచిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు చెప్పారు.

ఈ సందర్భంగా కళాశాల బోర్డు మీటింగ్ హాల్లో విజేతలను ఘనంగా సత్కరించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి.హెచ్.వి.ఎస్. రామకృష్ణంరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.సత్యనారాయణ రాజు మాట్లాడుతూ టోర్నమెంట్లో ఫైనలియర్ సిఐసి విద్యార్థిని పెన్మెత్స రక్షిత, ఫైనల్ ఇయర్ మెకానికల్ విద్యార్థిని కే తేజస్విని, ఫైనల్ ఇయర్ ఈసీఈ విద్యార్థిని ఏ జాహ్నవి విన్నర్స్ గా నిలిచారని పేర్కొన్నారు. సెంట్రల్ జోన్ లో అత్యంత ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి కీర్తి తీసుకువచ్చారని కళాశాల యాజమాన్యం, ఫిజికల్ ఎడ్యుకేషన్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్, జి.సారిక తదితరులు పాల్గొన్నారు.

బోధనోపకరణాలతో ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధన

విశాలాంధ్ర- కాళ్ళ : చక్కని బోధనోపకరణ సామాగ్రిని ఉపయోగించి కృత్యాధార బోధన జరపడం ద్వారా ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలు సాధించవచ్చునని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏ పి సి) పి.శ్యాంసుందర్ అన్నారు. ఈరోజు కాళ్ళ మండలంలోని మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల స్పెషల్ సీసలిని సందర్శించి జి ఎఫ్ ఎల్ ఎన్ అమలు తీరును పర్యవేక్షించారు.. అన్ని పాఠ్యాంశాలకు సంబంధించి టి ఎల్ ఎం ఉపయోగించి కృత్యాధార బోధన చేయడం ద్వారా పిల్లలలో ఆశించిన సామర్థ్యాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ

ఉపాధ్యాయులచే ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళాను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయనతోపాటు వచ్చిన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సి.హెచ్.చంద్రశేఖర్ పాఠశాలలో అమలవుతున్న జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల తీరు పట్ల, పిల్లల ప్రతిస్పందన పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ఇంత చక్కని టిఎల్ఎం చాలా అరుదుగా కనిపిస్తుందని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. రవికుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బిఆర్ఎంకే స్వామి, ఎస్.విజయలక్ష్మి, ఎ. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దయాతత్వం, శాంతితత్వం ప్రతిఒక్కరూ కలిగి ఉండాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : బైబిల్ పేర్కొన్న ప్రేమ, క్షమగుణం, దయాతత్వం, శాంతితత్వం ప్రతిఒక్కరూ కలిగి వుండాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులకండం కోటేశ్వరరావు అన్నారు. భీమవరం రూపాంతర దేవాలయంలో శ్రీవిజ్ఞాన వేదిక, అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ కరుణ, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ అని అన్నారు. ప్రేమ, దయాగుణాన్ని ఇతరులకు పంచాలని క్రీస్తు ప్రజలకు బోధించడమే కాక జీవించి చూపించారన్నారు. కూటమి నాయకులు వానపల్లి సూరిబాబు, ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, దాసాంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ ద్వారపురెడ్డి త్రివిక్రమ్ మాట్లాడుతూ లోక రక్షణ

కోసం, పాపాలను కడిగివేసి మానవాళిని సరైన మార్గంలో నడిపించడానికి దేవుడే స్వయంగా యేసుక్రీస్తుగా ఈ భూమిపైకి వచ్చారని అన్నారు. కార్యక్రమ కన్వీనర్ అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ లోకరక్షకుడైన యేసుక్రీస్తు అని, క్రిస్మస్ పండుగ దైవానికి, మనిషికి ఉన్న సంబంధాన్ని బలపరిచే పండుగ అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చర్చ్ సభ్యులు కమలకర్, కరుణాకర్, శ్రీశైలపు నాగరాజు, లక్కోజు నాని, కొండ్రు శ్రీనివాస్, లంకి చిన్ని, ఆకుల శ్రీను, కాశీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి నిజరూప పునఃదర్శనం

విశాలాంధ్ర- భీమవరం టౌన్: భీమవరం పట్టణంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవం శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి నిజారూప పునఃదర్శనం కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.. శ్రీ అమ్మవారు స్వర్ణఆభరణాలతో అత్యంత శోభాయమానంగా దర్శనం ఇవ్వడంతో.. భక్తులు అనిర్వచనీయమైన ఆనందానుభూతి చెందారు.. తెల్లవారుజాము నుండి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ,

వేదపండితులు మండపారాధన, నమక చమకాలతో రుద్ర హోవనం, అష్ట దిక్పలక నవగ్రహ వాస్తు.. కళ విశేష హెూమాలు.అనంతరం. కళాన్యాసం పూజలు జరిపి పునఃదర్శనం ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని.. దర్శనం చేసుకొన్నారు.స్థానిక శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు, ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదం అందచేసారు... అత్యంత కళా కాంతులతో తేజోవంతం గా దర్శనం ఇస్తున్న.. శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని కుటుంబంతో సహా దర్శనం చేసుకొని సిరి సంపదలు సౌభాగ్యాన్ని పొందాలి అని కోరారు.

దివ్యాంగుల నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-భీమడోలు: అఖిలాంధ్ర దివ్యాంగుల సేవా సమితి మానవసేవే మాధవసేవ ఆధ్వర్యంలో మన భీమడోలులో ముందుగా 2025 సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా దివ్యాంగులు హాజరై చివరి సమావేశంలో కలుసుకొని రాబోయే 2026 నూతన సంవత్సర వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు శ్రీ మాధురి జూనియర్ కాలేజి కరస్పాండెంట్ కె.ప్రేమ్ కుమార్ దుప్పట్లు , పండ్లు స్పాన్సర్ చేశారు. పాలేటి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కె .శ్యామ్ ప్రసాద్, గీతాంజలి కాలేజ్ కరస్పాండెంట్ గౌతమ్

కుమార్ దివ్యాంగులకు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమడోలు ఎమ్మార్వో రమాదేవిపాల్గొని దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం అని చెప్పారు. భీమడోలు మండలంలోని దివ్యాంగులకు ఏ సమస్య ఉన్న ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కేక్ కటింగ్ చేశారు. దివ్యాంగులు అందరూ కలిసి ఎమ్మార్వోను భీమడోలు మండలంలో దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు మామిడిపల్లి కృష్ణకుమారి , శ్రీ మాధురి జూనియర్ కాలేజి ఇంచార్జి పెనుమూడి బాలు, పాలేటి హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యక్షులు మామిడిపల్లి నాగభూషణం, సెక్రటరీ నక్క రాము, కోశాధికారి అల్లిబిల్లి దుర్గాప్రసాద్, అప్పారావు, థెరిసా, సుధా, వరలక్ష్మి , ఈశ్వరయ్య, జ్యోతి, అబ్రహం, ఆంజనేయులు, వాయు నందనం, అభిలాష్ పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర -భీమవరం: విశాఖపట్నంలో జరిగిన 63వ నేషనల్ స్కేటింగ్ ఇన్ లైన్ హాకీ, రోలర్ హాకీ విభాగాల్లో పతకాలు గెలుపొందిన క్రీడాకారులను సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి క్రీడలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలన్నారు. విశాఖ పట్నంలో డిసెంబరు ఐదు నుండి 15 వరకు జరిగిన 63వ నేషనల్ స్కేటింగ్ ఇన్ లైన్ హాకీ, రోలర్ హాకీ విభాగాల్లో మన పశ్చిమగోదావరి జిల్లా క్రీడాకారులు ఒక బంగారు పతకం, ఆరు వెండి పతకాలు, ఒక రజిత పతకం మొత్తం ఎనిమిది పతకాలు సాధించారు. 12 సంవత్సరాల లోపు విభాగంలో ఇన్

లైన్ హాకీలో మైత్రి దాస్ బంగారు పతకం, 15 సంవత్సరాలలోపు విభాగంలో ఘంటా జస్వంత్ వెండి పతకం, రోలర్ హాకీలో 12 సంవత్సరాల లోపు విభాగంలో కమలా నిత్యేష్ గౌడ్, 15 సంవత్సరాల లోపు విభాగంలో మునుపర్తి నాగ సాయి కేశవ్ వెండి పతకాలను సాధించారు. 18 సంవత్సరాల లోపు విభాగంలో మకరపు ఓంకార్ వెండి పతకం, సానబోయిన స్నేహ శ్రీ వెండి పతకం, రజిత పతకం సాధించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఎస్డిఓ ఎస్.మోహన్ దాస్, డిఇఓ ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి శ్యామ్ సుందర్, తణుకు స్కూల్ ప్రిన్సిపల్, పశ్చిమగోదావరి జిల్లా రోలర్ స్కేటింగ్ సెక్రటరీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి : కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర- ఏలూరు : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి, నూరుశాతం ఉతీర్ణత సాధించేందుకు రూపొందించిన '100 రోజుల ప్రణాళిక' అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు '100 రోజుల ప్రణాళిక' అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చక్కగా బోధించే ఉపాధ్యాయులు, చురుకైన విద్యార్థులు ఉన్నారని,

అన్నివిధాలుగా ప్రోత్సహించే ప్రభుత్వ పథకాలు ఉన్నాయని, విద్యా ప్రగతిలో ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా తరగతుల వారీగా విద్యార్థుల విద్యా సామర్థ్య స్థాయిలను తెలుసుకుని, విద్యలో వెనుకబడిన విద్యార్థులు ఏఏ సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్నారు, అందుకు గల కారణాలు, విద్యపై ఆసక్తి తగ్గేందుకు కుటుంబ కారణాలు ఏమైనా ఉన్నాయా వంటి సామజిక అంశాలను కూడా తెలుసుకోవాలన్నారు. 100 రోజుల ప్రణాళిక'కార్యక్రమంలో భాగ స్వాములై, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉతీర్ణత సాధన దిశగా చేపట్టిన '100 రోజుల ప్రణాళిక' విజయవంతంగా అమలు చేసి విద్యాభివృద్ధిలో ఏలూరు జిల్లాను ముందు వరస లో నిలిపి ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన వారిని సన్మానించి గౌరవిస్తామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో డిఈఓ వెంకటలక్ష్మమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరి చేలను పరిశీలించిన ఇరిగేషన్ ఏఈ

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం విస్సాకోడేరు పరిధిలోని లంక దొడ్డి ఏరియాలో గల 180 ఎకరాల ఆయకట్టు భూమిలో సుమారు 100 ఎకరాల భూమిని చెరువులుగా చేసి వాటిలో రొయ్యల సాగు చేయడం వల్ల ఆ చెరువులకు సరైన మురుగుపారుదల లేకపోవడం వల్ల రొయ్యల చెరువులోనే కలుషితమైన నీటిని గొరగన మూడి పంట కాలువలోకి వదిలి

వేయడం వల్ల ఆ ఆయకట్టు లోని మిగిలిన భూములు సారమును కోల్పోయి పంట పండక తాము నష్టపోతున్నామని ఆ ఏరియా రైతులు జిల్లా కలెక్టరేట్లో జరిగే ప్రజా సమస్య పరిష్కార వేదిక లో గతంలో ఫిర్యాదు చేయగా, నెల ఆరవ తేదీన జిల్లా జాయింట్ కలెక్టర్, రైతుల ముఖాముఖి కార్యక్రమంలో చర్చించి దీనిపై విచారణ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సోమవారం నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ రొయ్యల చెరువు వల్ల నష్టం వాటిల్లుతున్న భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మన జిల్లాలో ఎక్కడ అధికారకంగా రొయ్యల చెరువులకు అనుమతి లేదని, కేవలం చేపల చెరువులకు మాత్రమే అనుమతి ఉందని, దీనిపై సమగ్ర నివేదిక తయారుచేసి నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ గారి కి, జాయింట్ కలెక్టర్ గారికి అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆరేపల్లి సత్యనారాయణ, భీమవరం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బొక్క చంద్రమోహన్, దుండి అశోక్ బాబు, ఈశ్వరయ్య, ఆదినారాయణ, ప్రసన్న మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

విద్యా, వైజ్ఞానిక రంగాల్లో నైపుణ్యం ఉండాలి

విశాలాంధ్ర-వీరవాసరం: విద్యా, వైజ్ఞానిక రంగాల్లో విద్యార్థిని, విద్యార్థులు మంచి నైపుణ్యం కలిగి ఉండాలని, దానివల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడేందుకు అవకాశం ఉంటుందని జడ్పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో నీటి సంరక్షణ విభాగంలో భాగంగా మండలంలోని రాయకుదురు హైస్కూల్ విద్యార్థులు జి.సాయి



సుజిత్, డి.జయసాయి శ్రీనివాస, యం.వినాయక భాస్కర్, ఎస్.ఎల్.ఎస్. సాయికుమార్ లు ప్రదర్శించిన ఎడారిలో మంచును సాంద్రీకరించి ఆ నీటిని త్రాగునీటి అవసరాలకు ఎలా వాడుకోవచ్చో తెలిపే ప్రాజెక్టు ప్రథమ స్థానం పొంది ఎస్సిఈఆర్టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి ద్వారా సర్టిఫికెట్ అందుకుని సౌత్ ఇండియన్ సైన్స్ ఫెయిర్ కి, రాష్ట్రీయ బాల విజ్ఞాన ప్రదర్శన కు ఎంపికైన సందర్భంగా హైస్కూలు ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు కానుకోలను శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వైజ్ఞానిక విభాగంలో విద్యార్థిని, విద్యార్థులు నైపుణ్యం సాధించి క్రొత్త ఆవిష్కరణలు కనుగొనాలని సూచించారు. ఈ ప్రాజెక్టు తయారు చేయటంలో విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులు పి.గజేంద్ర గట్కర్, ఎన్ఎవిఎల్ లక్ష్మీదుర్గలను, హైస్కూల్ ను సమర్థవంతంగా నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయులను దాత బోను దుర్గాప్రసాద్ మెమెంటో, సర్టిఫికెట్స్ తో ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ, ఉప విద్యాశాఖాధికారి ఎన్. రమేష్, గ్రామ సర్పంచ్ గెద్దం భారతీ, భాస్కరరావు, వీరవాసరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి సత్యనారాయణ, దాత ఆకుల బాలరాజు, ఎస్ఎంసి ఛైర్మన్, శలాభవాని, వైస్ చైర్మన్ పంజా దుర్గా వెంకట గణేష్, ఎంపిటిసిలు అద్దాల రాము, కడలి నెహ్రూ,దేవిరెడ్డి పుల్లారావు, కో ఆప్టెడ్ సభ్యులు కడలి వాసు, దాశరథీ శ్రీనివాస్, వార్డు మెంబరు దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామ పెద్దలు, తలితండ్రులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దెందులూరులో నగర సంకీర్తన

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు గ్రామంలో సోమవారం ధనుర్మాసం పురస్కరించుకుని రామదండు ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నామ సంకీర్తనలతో

అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి నిత్యం ధనుర్మాసంలో గోదాదేవికి ముత్తయిదువులుచే విష్ణాలయం లో నవనీత హారతి ఇస్తారు. హారతికి వచ్చే ముత్తయిదువులు ఇంటి వద్ద నుండి ఆవు పాలు, వెన్నపూస, దీపారాధన, అమ్మవారికి తులసిమాల తో దేవాలయానికి వచ్చి హారతి ఇచ్చి, తీర్థ ప్రసాదములు స్వీకరిస్తారు.

ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు అత్యంత బాధ్యత తీసుకోవాలి

జిల్లా జాయింట్ కలెక్టరు డాక్టర్ ఎం. జె.అభిషేక్ గౌడ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టరు డాక్టర్ ఎం. జె.అభిషేక్ గౌడ నిర్వహించారు. జాయింట్ కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ

కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ. భాను ప్రతాప్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు అభిషేక్ గౌడ మాట్లాడుతూ పిజిఆర్ యస్ దరఖాస్తుల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి వారం వారం ప్రత్యేక రివ్యూ చేస్తున్నారని తెలిపారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యస్.వి. నాంచారయ్య, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జనార్ధనవరం దళితులకు స్మశాన వాటిక ఇప్పించండి

విశాలాంధ్ర -చాట్రాయి : జనార్ధనవరం గ్రామంలో తూర్పు హరిజనవాడ ఎస్సీ మాదిగలకు స్మశాన వాటిక లేనందువలన ఇబ్బందులు పడుతున్నారని స్థలం కేటాయించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ జనార్దన గ్రామ కమిటీ అధ్యక్షులు మాదాసు చిన్న

పుల్లయ్యకోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామ పార్టీ నాయకులు పి.రఘు తో కలిసి వినతిపత్రం అందజేశారు. చనిపోయినప్పుడు దహన సంస్కారాలు చేసేందుకు స్థలము లేక నానా ఇబ్బందులు పడుతున్నారని స్మశానానికి స్థలం ఇప్పించాలని కోరారు.

అర్జీలకు పరిష్కారం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలి శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజా సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించారు. పురపాలక సంఘంలో నూతనంగా నిర్మించిన జి ఎస్ డబ్ల్యు ఎస్

ఆఫీసును శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. పురపాలక సంఘం కార్యాలయం బిల్డింగ్ పైన సోలార్ ప్లాంట్ ను శాసనసభ్యులు ప్రారంభించారు. అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరించారు. టిడ్కో ఇళ్ల పట్టాలను పంపిణీ చేసారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. సోలార్ సిస్టం విధానాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, సెక్షన్ హెడ్స్, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో పెడనలో రూ.56 కోట్లకు పైగా నిధులతో విద్యుత్ శాఖలో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - పెడన :పెడన నియోజకవర్గంలోని ప్రజలందరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా రూ.56 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతుందని ఆయన చెప్పారు. పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులు పెడన శాసనసభ్యులు కాగిత కాగిత కృష్ణ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు తెలియజేశారు. పలు అభివృద్ధి పనుల పురోగతి నివేదికలను అధికారులు ఆయనకు అందజేశారు.అనంతరం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. పెడన పట్టణంతో పాటుగా నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగాఉన్నాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో రూ. 8.30 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రధానంగా బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలకు 48 కోట్లతో 132కెవి ఇంటర్ లింకింగ్ లైన్, నాలుగు నెలల తర్వాత అందుబాటులోకి వస్తుంది అని ఎమ్మెల్యే ప్రసాద్ చెప్పారు. ఇవి కాక ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా శిథిలావస్థకు చేరిన స్తంభాలు మార్పు, ప్రజలకు అవసరమైన చోట్ల నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, ప్రమాద భరితంగా ఉన్న చోట్ల విద్యుత్తు లైన్ల మార్పు తదితర మైనర్ పనులను, చేపడుతున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు.

వివేకానంద డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - చల్లపల్లి :చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, చల్లపల్లి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ నిర్వహణలో సోమవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసేం దుకు స్వఛ్ఛేదంగా ముందుకువచ్చిన యువతను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, రక్తదాన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనీ, రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ను రెడ్ క్రాస్ సంస్థ తరపున ఘనంగా సన్మానించారు. మొత్తం 31మంది విద్యార్థులు రక దానం చేశారు. పట్టాభి రెడ్రాస్ బ్లడ్బ్యాంకు వైద్యులు డాక్టర్ హనుమంతయ్య విద్యార్థులను పరీక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఐ ఘంటసాల కృష్ణ?మోహన్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి.శం కర్, రెడ్ క్రాస్ ప్రతినిధులు టి.సాంబశివరావు, బళ్లా మధుసూధనరావు, ఆకురాతి హరిప్రసాద్, పెనుమూడి శ్రీనివాసరావు, ఆకుల సుధీర్కుమార్, హెచ్ఎఫ్సీ బ్యాంకు ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర -భీమవరం: లోసరి గ్రామంలో క్రొత్తగా నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రం పనులకు సంబంధించి గొల్లవానితిప్ప విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో లోసరి రూరల్/లోసరి ఇండస్ట్రియల్ ఫీడర్ లకు నేడు మంగళవారం ఉదయం 9 గం" నుండి మధ్యాహ్నం 12 గం" వరకు దెయ్యాలతిప్ప, నాగేంద్రపురం, తోకతిప్ప, బెర్రైవానిపేట, గరవల్లదిబ్బ, లోసరి గ్రామాలతో పాటు ఈ గ్రామాల పరిధిలో ఆక్వా/చేపల చెరువుల లైన్లకు మరియు ఇండస్ట్రియల్ లైన్లకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

విశాలాంధ్ర- చింతలపూడి రూరల్ : రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రెవెన్యూ క్లినిక్ సభలను ఏర్పాటు చేసినట్టు చింతలపూడి మండలం డిప్యూటీ తహసీల్దార్ షకీలున్నిసా తెలిపారు. చింతలపూడి మండల

రెవెన్యూ కార్యాలయం ఆవరణలో పి జి ఆర్ ఎస్ రెవెన్యూ క్లినిక్ సభలో ఆమె మాట్లాడుతూ రెహెన్యూ శాఖలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్నిరకాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సభలో సి ఎస్ డిటి దుర్గ ప్రసాద్, ఆర్ఐ నరసింహ, వీఆర్వోలు పాల్గొన్నారు.

జగన్ తీరు దారుణం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :మాజీ ముఖ్యమంత్రి జగన్ తీరు వింతగా ఉందని, తన పిల్లలు మాత్రం ఇతర దేశాల్లో చదవి బాగుండాలని, మిగిలిన పిల్లలు కేసుల్లో ఇరుక్కుని జైళ్ళు చుట్టూ తిరగాలనే రీతిలో వ్యవహరించడం దారుణమని స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. ఇటీవల జగన్ పుట్టిన రోజు వేడుకల్లో పిల్లల

చేత కత్తులు పట్టించి, నడిరోడ్డుపై మేకపోతులను బలిస్తూ, రక్తం చల్లుతూ 'రప్పా రప్పా' అంటూ తిరగడం ఏంటని ప్రశ్నించారు. స్థానిక ఆర్యాపురం టింబర్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వాసు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 18నెలల్లో ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 341 మందికి రూ.3.28 కోట్ల సాయం అందించామని, రాజమండ్రి చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు.ఈ రోజు మరో 49 చెక్కులు, 5 ఎల్ ఓ సి ల ద్వారా రూ. 34.70 లక్షల సాయాన్ని అందించామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇంకా 74 దరఖాస్తులకు రూ3.12 కోట్లు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. వారికి కూడా త్వరలో సాయం అందేలా చూస్తానని పేద కుటుంబాలకు భరోసా ఇస్తున్నట్లు ప్రకటించారు. కొత్త సంవత్సరం రాబోతోందని, వేడుకలు సంతోషంగా జరుపుకోవచ్చు గానీ, నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. 31రాత్రి నగరంలో కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, వారిని బాధపెట్టకండి, నిబంధనలు పాటించండి అని ఎమ్మెల్యే వాసు సూచించారు. ఈ సమావేశంలో కూటమి పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉత్తర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యను కలిసిన కంబాల

విశాలాంధ్ర - గోకవరం :ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యను, ప్రముఖ ఆధ్యాత్మిక, ధార్మికవేత్త, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కలిశారు. శ్రీ కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రత్యేక ఆహ్వానం మేరకు లక్నోలోని ఆయన అధికారిక

కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు, శ్రీ కేశవ్ ప్రసాద్ మౌర్యను శాలువాతో సత్కరించి, పాండురంగ స్వామి వారి విగ్రహాన్ని బహూకరించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను స్థాపించి మూడేళ్లుగా గిరిజన ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల్లో శిథిలావస్థలో ఉన్న ఆలయాలు, నూతన ఆలయాల అభివృద్ధి, చేపట్టిన ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు, బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల అభ్యున్నతకు నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి కంబాల శ్రీనివాసరావు ఉప ముఖ్యమంత్రి శ్రీ కేశవ్ ప్రసాద్ మౌర్యకు వివరించారు. మూడు నియోజకవర్గాల్లో పార్టీ అభివృద్ధికి చేసిన, చేస్తున్న కార్యక్రమాలు, తదితర అంశాల గురించి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు పేద ప్రజలు, సమాజానికి అందిస్తున్న విశేష సేవలను శ్రీ కేశవ్ ప్రసాద్ మౌర్య కొనియాడారు. ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. ఉత్తరప్రదేశ్ లక్నో నుంచి ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ కి చేరుకున్న కంబాల శ్రీనివాసరావును రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు ఘన స్వాగతం పలికారు.

గుడ్లవల్లేరు ఫార్మశీలో జాతీయ సదస్సు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: లిపిడోమిక్స్ వినూత్న పరిశోధనలు అంశంపై వి.వి.ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గుడ్లవల్లేరులోని ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మిచిగన్ వేన్ స్టేట్ యూనివర్సిటీ రిసెర్చ్ సైంటిస్ డాక్టర్ పి.గోవిందయ్య హాజరయ్యారు. సాంకేతికత ద్వారా ఫ్యాటీ యాసిడ్ ప్రొఫైలింగ్‌లో జరుగుతున్న వినూత్న పరిశోధనలు అనే అంశంపై విలువైన ఉపన్యాసం అందించారు. లిపిడోమిక్స్ రంగంలో ఈ ఆధునిక విశ్లేషణ పద్ధతుల ప్రాముఖ్యతను, ఔషధ పరిశోధన, ఆరోగ్య శాస్త్రాల్లో వాటి వినియోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ గోవిందయ్యను ఘనంగా సత్కరించి, మోమెంటో అందజేశారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఆయన చేసిన పరిశోధనా సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డి.లావణ్యతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో 240 కోడికత్తులు స్వాధీనం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామ శివార్లలో గల మార్కెట్ యార్డ్ సమీపంలో కోడికత్తులు కలిగివున్నట్లు సోమవారం గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణకు సమాచారం రావడంతో ఆయన వారి సిబ్బందితో కలిసి ఆ ప్రదేశంలో తనిఖీ చేయగా కుంభ రామకృష్ణఅనే వ్యక్తి వద్ద నుండి 240 కోడి కత్తులు స్వాధీనపరుచుకున్నారు. అనంతరం రామకృష్ణను అదుపులోనికి తీసుకుని జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టం కింద గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, పేకాట జూదం వంటి క్రీడలు ఆడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.